TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 173 ISSUE NO : 173 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, డిసెంబర్ 05 2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

# ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు

## ఇప్పుడు ఏకంగా ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

- ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.18.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులకుశంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం



**ఆదిలాబాద్:** గత రెండేళ్లుగా ఒక్క రోజూ సెలవు తీసుకోకుండా పని చేస్తున్నా నని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు.ప్రజల దీవెన, దేవుడి సంకల్పం : ప్రజలు తెచ్చుకున్న ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సంక్షేమం – అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం ప్రజల దీవెన, దేవుడి సంకల్పమని పేర్కొన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృ ద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదని, ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశామని ఆరోపించారు.గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించాను : ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదని వివర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంటరీ రూపొందించామని, పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం పనులు ప్రారంభం అవుతాయని, ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై తాను పోరాటం ప్రారంభించానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టానని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు త్వరలోనే మరోసారి వచ్చి పనులను సమీక్షిస్తానని అన్నారు.

# హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం



**హైదరాబాద్, డిసెంబర్ 4:** హిల్ట్ పాలసీకి సంబంధించి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ (గురువారం) పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఇండ్లు కట్టవచ్చని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చన్నారు. కానీ, ఇవేవీ చేయమంటున్నారని.. కనీసం శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదన్నారు. కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చని ప్రభుత్వం అంటోందన్నారు. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించాలని సూచించారు. ప్రజల కోసం వినియోగించాలని, గ్రీన్ ఇండస్ట్రీస్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆషాఢ సేల్ లాంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామిక వేత్తలు మోసపోవద్దని తెలిపారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వెనక్కు తీసుకుంటామన్నారు. చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరపణలు గుప్పించారు..రేవంత్ రెడ్డి... అవినీతి అనకొండ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు, దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారని... బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో అందరికీ అవగాహన కల్పిస్తామని.. సమావేశాలు పెడతామని, న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, అఖిలపక్ష సమావేశాలు పెడతామన్నారు. నిజ నిర్ధారణతో పాటు ధర నిర్ధారణ చేస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రిడ్ పాలసీలో ఐటీ పరిశ్రమలు పెట్టమని చెప్పామని... దాన్ని ఎలా తప్పు పడతారని నిలదీశారు.


# ప్రపంచంలో మన కరెన్సీకి విలువ లేదు

## - మోదీ విధానాల వల్లే రూపాయి పడిపోతుంది



**న్యూ ఢిల్లీ :** భారత కరెన్సీ రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో పడిపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుకండా పోయిందని అన్నారు. అందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.' మోదీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోదీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోదీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.రూపాయి విలువ ప్రధాని వయసును దాటిపోయింది : కాంగ్రెస్ ఎంపీకాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ కూడా రూపాయి విలువ పడిపోవడంపై వ్యంగ్యంగా స్పందించారు. ప్రస్తుతం మన రూపాయి విలువ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వయసును దాటిపోయిందని అన్నారు. 2013లో రూపాయి విలువ పడిపోతుందని బీజేపీ నాయకుడు రవిశంకర్ చేసిన విమర్శలను చెప్పారు. రూపాయి విలువ పై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ వయస్సులను పోల్చుచూ రవీశంకర్ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. 'అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?' అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బుధవారం అమెరికా డాలర్?తో పోలిస్తే రూపాయి రికార్డ్ స్థాయిలో క్షీణించింది. రూ.90కు మించింది. బుధవారం 19 పెసలు తగ్గి 90.15 వద్ద ముగిసింది. గత కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటంతో డాలర్లకు గిరాకీ పెరిగిందని చెబుతున్నారు. అందువల్లే రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోందని అన్నారు. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.

## పంచాయతీ ఎన్నికలు – రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు తీర్పు వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డు మెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 సంవత్సర జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని అన్నారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం ధర్మాసనానికి తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు పిటిషన్లపై విచారణ ముగించింది.

# సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం




**హైదరాబాద్, డిసెంబర్ 4:** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు.హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని వెల్లడించారు మహేష్ గౌడ్. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు.కాగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

# కేసీఆర్ కుటుంబంలో కాసుల పంచాయతీ




**ఆదిలాబాద్, డిసెంబరు 4 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన పాపం ఊరికే పోదని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటు ంబంలో కాసుల పంచాయతీ తప్ప.. మరొకటి లేదని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము తిన్నవారు ఎవరూ బాగుపడే చరిత్ర లేదని హెచ్చరించారు. ఒక పెద్దాయన ఆదిలాబాద్‌కు దెయ్యంలా పటా ్టరని సెటైర్లు గుప్పించారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని.. వారింట్లో కాసులు కురిశా యని విమర్శించారు.ఆ ప్రాజెక్టు పేరు మారిందని, ప్లేస్ మారింది, అంచనాలు లక్ష కోట్లకు పెరిగాయని ఆరోపించారు. (గురువారం) ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. గత నిరంకుశ ప్రభుత్వా న్ని ప్రజలు సాగనంపారని విమర్శించారు. గత పాలకులు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలిం చారని ధ్వజమెత్తారు. విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొ చ్చారు.కేసీఆర్ హయాంలో సీఎం సభల్లో.. విపక్ష ఎమ్మెల్యేలకు ఎప్పుడైనా మాట్లాడే అవకాశం ఇచ్చారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో సచివాలయానికి వెళ్తే గేట్లకు తాళం వేసి అడ్డుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఓటును ఆయుధంగా మార్చి ప్రజాపాలన తీసుకువచ్చారని తెలిపారు.

# రష్యా అధ్యక్షుడికి స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ



**ఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండ్రోజుల పర్యటన నిమిత్తం కొద్ది సేపటి క్రితం దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన పుతిన్‌కు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. చివరిగా నాలుగేళ్ల క్రితం పుతిన్ భారత్‌లో పర్యటించారుసాయంత్రం ప్రధాని మోదీ ఆయనకు ప్రైవేట్ విందు ఇస్తారు. గతేడాది జులైలో ప్రధాని మోదీ మాస్కో పర్యటన సందర్భంగా పుతిన్ కూడా ఇలాగే ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. కాగా, శుక్రవారం 23వ భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ శిఖరాగ్ర సమావేశం తర్వాత పుతిన్.. రష్యన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఆర్‌టీ కొత్త ఇండియా ఛానెల్‌ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము నిర్వహించే విందులో పాల్గొంటారు .

# ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం



**విజయవాడ, డిసెంబరు 4 :** ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మదుసూధన్ రెడ్డి ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. అయితే ఈ కేసును మూసి వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ విషయం పై ఏసీబీ కోర్టులో ఫైబర్ నెట్ చైర్మన్‌గా పని చేసిన వైసీపీ నేత గౌతం రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. తాను అక్రమాలను గుర్తించి విచారణ చేయాలని ఎండీ మధుసూదన్‌కి లేఖ రాసినట్లుగా పిటిషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. తాను రాసిన లేఖపై కేసు నమోదైందని.. ఈ కేసు క్లోజ్ చేస్తున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ప్రొటెక్షన్ క్లోజర్ పిటిషన్ వేశారు గౌతం రెడ్డి. కేసు మూసిచేసే ముందు తన వాదనలు వినాలని పిటీషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. శుక్రవారం) ఏసీబీ కోర్టులో ఈ కేసు విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# చలో ఢిల్లీ బిసి గర్జన విజయవంతం చేయండి

**- తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి జి విజయ్ కుమార్**



**నమస్తే భారత్ షాద్ నగర్ డిసెంబర్ 04:** చలో ఢిల్లీ బిసి గర్జన చైర్మన్ బీసీ జె.ఏ.సి జాజుల శ్రీనివాస్.వర్కింగ్ చైర్మన్.. గుజ్జ కృష్ణ..తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి..జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో.డిసెంబర్ 15,16 తేదీలలో బీసీల చలో ఢిల్లీ దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, తెలంగాణలో రాష్ట్ర అసెంబ్లీలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదించాలని ప్రధాన డిమాండ్ తో బీసీ జేఏసీ అష్టంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా బీసీల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది చలో ఢిల్లీ కార్యక్రమం షెడ్యూల్15-12- 25 సోమవారం రోజున జంతర్ మంతర్ వద్ద ధర్నా(పార్లమెంటు ముట్టడి) 16- 12- 25 మంగళవారం రోజు కేంద్ర మంత్రులు,ప్రధాన ప్రతిపక్ష నాయకులతో చర్చలు కావున పై తేదీలను పరిగణలోకి తీసుకుని ఈనెల డిసెంబర్ 14వ తేదీ సాయంత్రం లోపు ఢిల్లీకి చేరుకోవాల్సిందిగా బీసీ శ్రేణులకు, బీసీ జేఏసీ నాయకులకు, బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలు రావాలి.

# కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి సిపిఎం

**:- ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది వేల రూపాయలు మద్దతు ధరను అమలు చేయాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి**







**పత్తికొండ(నమస్తే భారత్):**
కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం మండల కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దస్తగిరి అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు మద్దతు ధర ఎనిమిది వేల రూపాయలు కొనుగోలు చేస్తామని చెప్పి ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని ఇప్పటికే పండించినటువంటి పంటకు టమోటా ఉల్లి పత్తి సజ్జ గిట్టుబాటు లేక రైతులు అప్పు లు పాలయ్యారని కనీసం ప్రభుత్వం చెప్పినటువంటి 8 0000 రూపాయలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిటి వెంకటరత్నమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కాశన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు రాజుల కారప్ప,వ్యవసాయ కార్మిక సంఘం బూజులు,సికామని, డివైఎఫ్ఐ దుగ్గేన్న, మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు రంగస్వామి, ఆటో వర్కర్స్ నాయకులు శేఖర్, సంజీవ్, హమాలీ వర్కర్స్ నాయకులు ఉరుకుందు, నడిపి రంగన్న, ఆనంద్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రంగనాథ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అన్నపూర్ణ దేవి జయంతి


**- సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్**





**తుగ్గలి04(నమస్తే భారత్):** కర్నూలు జిల్లా రిపోర్టర్ చిప్పగిరి రాము:-తుగ్గలి మండల కేంద్రమైన స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అన్నపూర్ణ దేవి జయంతిని నిర్వహించడం జరిగినది ... ఈ జయంతి గురించి సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూఇది ప్రతి సంవత్సరం మార్గశీర్ష మాసంలో పౌర్ణమి నాడు వస్తుంది. ఇది శ్రేయస్సు మరియు శాంతిని తెస్తుంది. అన్నపూర్ణ జయంతి: అన్నపూర్ణ దేవి, పార్వతీ దేవి రూపంగా భావించబడే, ఆహారం మరియు పోషణకు దేవత. మార్గశీర్ష పూర్ణిమ నాడు ఆమె జన్మించినందున, ఈ పండుగను జరుపుకుంటారు.ఎప్పుడు జరుపుకుంటారు: ఇది ప్రతి సంవత్సరం హిందూ క్యాలెండర్ ప్రకారం మార్గశీర్ష మాసంలో పౌర్ణమి నాడు వస్తుంది.2025లో: 2025లో, అన్నపూర్ణ జయంతి డిసెంబర్ నెలలో జరుపుకుంటారుప్రాముఖ్యత: అన్నపూర్ణ దేవిని పూజించడం వల్ల జీవితంలో శ్రేయస్సు మరియు శాంతి లభిస్తాయి.ఎలా పూజిస్తారు: అన్నపూర్ణ దేవిని వంటగదిలో ఈశాన్య మూలలో లేదా భోజన ప్రాంతంలో పూజించవచ్చు. అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఈ అన్నపూర్ణ దేవి ఉత్సవాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు గారు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ



**సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ సాయిబాబా నగర్ కృషి కాలనీ**
సాయిబాబా నగర్ కృషి కాలనీ శ్రీనివాసరావు గారు కన్నె స్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు గారు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ గారు
మరియు ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ రెడ్డి గారు, సత్తి రెడ్డి గారు, గురువా రెడ్డి గారు, గోపాల్ ముదిరాజ్ గారు, దుర్గా రెడ్డి గారు, ముత్యాలు గారు, ప్రభాకర్ గారు, రాజుగారు, సంతు గారు మరియు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**వరంగల్ డిసెంబర్ 4 ( నమస్తే భారత్ ) :**
గత ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరిస్తున్న ప్రభుత్వాల విధానాలను పోరాటాలతోనే బుద్ధి చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ లోని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలకు చెందిన యువకులు చుక్క ప్రశాంత్ నాయకత్వంలో ఎంసిపిఐ(యు) ప్రజా సంఘాల్లో చేరిన సందర్భంగా వారికి ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జన్ను రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మౌలిక సదుపాయాల కల్పనకై పని చేయాల్సింది పోయి అవినీతి అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతూ అధికారమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో శ్రమజీవులంతా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాన్ని ఏకైక శరణ్యమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల హామీలను విస్మరించిన పాలక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ రాజకీయ విలువల స్థాపన కోసం ఎం సి పి ఐ (యు) పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని కోరారు.పార్టీ ప్రజా సంఘాల్లో చేరిన వారిలో చుక్క ప్రశాంతతో పాటు ఇస్లావత్ కళ్యాణ్ జిల్లా మహేష్ కుమార్ గౌరీ రాజ్ కుమార్ బానోతు నితిన్ భానోత్ జగన్ దిడ్డి విష్ణు దినేష్ సాయి కృష్ణ పవన్ సన్నీ రాకేష్ బిందు సాయిరాం అజయ్ కుమార్ వినయ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి నర్రా ప్రతాప్ కన్నం వెంకన్న మంద రవి కుసుంబ బాబూరావు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి వంగల రాగసుధ కనకం సంధ్య విద్యార్థి నాయకులు జన్ను రమేష్ మార్త నాగరాజు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి

**- ఎంపీడీఓ డాక్టర్ వనపర్తి అద్వైత**




**ఖానాపురం డిసెంబర్ 4 ( నమస్తే భారత్ ) :** రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఖానాపురం ఎంపీడీఓ డాక్టర్ వనపర్తి అద్వైత అన్నారు.తెలంగాణ ప్రభుత్వము విద్యాశాఖ వారి అధ్యర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఖానాపురం ఎమ్మార్సీ నందు ఎంఈఓ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ దివ్యాంగులను చులకన చూడకూడదన్నారు.దివ్యాంగులను ప్రోత్సహించి ముందుకునడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులో రాణించాలని, వికలాంగతత్వం చదువుకు అడ్డు కాకూడదన్నారు. మీరందరూ తల్లిదండ్రులను గౌరవిస్తూ చదువులో ముందు వరుసలో ఉండాలన్నారు. ఖానాపురం ఎస్ ఐ రఘుపతి మాట్లాడుతూ దివ్యాంగులు మానసిక స్థైర్యంతో విద్య వైద్యరంగాలలో రాణించాలని అన్నారు.

# ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కమిషనర్ కు ఆదేశం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**








**నమస్తే భరత్ షాద్ నగర్ డిసెంబర్04:** షాద్ నగర్ పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు చొరవ చూపుతూ చర్యలు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డికి సూచించారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు ఆయా విభాగాల సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా అని రిజిస్టర్ పట్టికను పరిశీలించారు. అందరూ సమయపాలన కచ్చితంగా పాటించాలని ప్రజలకు ప్రభుత్వ పని సమయాల్లో అందుబాటులో ఉండాలని కమిషనర్ కు ఆదేశించారు. అనంతరం పనుల అభివృద్ధిపై అధికారులను పలు సమస్యలను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్ధ్య విప్లవం కోసం నూతనంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా ఇంకా చేపట్టాల్సిన పనుల విషయంలో ఎలాంటి ఆటంకాలు ఉన్న సాంకేతిక లోపాలు ఉన్న తన దృష్టికి వెంటనే తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడాల్సిన అవసరం లేదని యుద్ధ ప్రాతిపదికను అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ సునీత రెడ్డికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, జమ్రుద్ ఖాన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేసిన అభివృద్దే ఏకగ్రీవాలకి నాంది

**మెదక్,డిసెంబర్04(నమస్తే భారత్ ప్రతినిధి):**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మెదక్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలు ఏకగ్రీవం అవుతున్నాయి. దీనికి గల కారణం మెదక్ నియోజకవర్గంలో యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేస్తున్న అభివృద్ధే కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కోట్ల రూపాయల నిధులు వెచ్చించి,అపర భగీరథుడిగా నియోజకవర్గా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, అందుకనుగుణంగానే సర్పంచులు,వార్డు మెంబర్లు ఏకగ్రీవం అవుతున్నారన్నారు. సర్పంచులు,వార్డు మెంబర్ల స్థానాలు ఏకగ్రీవం కావడమే ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని కొనియాడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి అంటే కేవలం మైనంపల్లి రోహిత్ రావు తోనే సాధ్యమనే ఆలోచన ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. అభివృద్ధిలో మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మరింత ముందంజలో ఉంచుతూ,బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నాడనే ఆలోచనతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు.

# ఏజెన్సీ చట్టాలు వుల్లంగించిన వాళ్లే అభ్యర్థులా

- ఏజెన్సీ చట్టాలను ఎందుకు విస్మరిస్తున్నారు
- ఏ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేశారో అధికారులు సమాధానం చెప్పాలి
- బహుళ అంతస్తులను ఎందుకు నిర్మూలించట్లేదు
- పక్కదారి పట్టిన రాజకీయ విలువలు
- ఆదివాసీ నేత కంగాల రమణకుమారి ఆవేదన



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడా కూడా ఏజెన్సీ చట్టాలను అమలు చేయని పరిస్థితి కనిపిస్తుందనీ భద్రాచలం పట్టణంలో అతివేగంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టటం వెనక ఉన్న కుట్ర తేటతెల్లం అవుతుందనీ మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తూ భద్రాచలం పట్టణ ప్రాంతంలో ఎక్కడ చూసిన బహుళ అంతస్తులు పుట్టగొడుగుల్ల వెలుస్టున్నాయని దీని వెనుక ఎవరి హస్తం ఉంటుందో ఆదివాసులు గమనించాలని ఆమె అన్నారు 1/70 చట్టం ఉన్నా కూడా భద్రాచలంలో అమలకు నోస్కోకపోవడం అత్యంత దారుణమని కంగాల రమణకుమారి మండిపడ్డారు ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తూ ఒక బలమైన ఆదివాసుల చట్టాలను తుంగలో తొక్కటం అత్యంత దారుణమని ఆమె పేర్కొన్నారు సామాన్య ఆదివాసి ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని కొంతమంది మాత్రమే లబ్ధి పొందటం సరైనది కాదని ఆమె మండిపడ్డారు అధికారులు క్షేత్రస్థాయిలో ఆదివాసి కుటుంబాలకు జరుగుతున్న అన్యాయంపై సర్వే నిర్వహించి ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆమె తెలిపారు అనేక ఆదివాసి చట్టాలకు ముసుకు వేస్తున్నారని అడ్డదారిలో కోట్ల రూపాయలు సంపాదించి చట్టాలను ఉల్లంఘించిన వాళ్లే రాజకీయాల్లో రాణిస్తున్నారని అటువంటి అవినీతి అక్రమాలు చేసే వారే ఎన్నికల్లో పోటీ చేస్తే చట్టాలను ఎవరు కాపాడాలని ఆమె అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఆదివాసుల చట్టాలకు జరుగుతున్న అన్యాయంపై ఒక నివేదిక తయారు చేసి వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని ఆదివాసి చట్టాలను కాపాడాలని ఆమె అధికారులను కోరారు.

# కవ్వ గూడ గ్రామంలో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి సుజాత రమేష్ యాదవ్

- కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగల్లో అభివృద్ధి చేస్తా
- ఇంటింటి ప్రచారంలో కత్తెర గుర్తు పార్టీ అభ్యర్థి సుజాత రమేష్ యాదవ్

**నమస్తే భారత్,రాజేంద్రనగర్. డిసెంబర్ 04,**

కవ్వగుడ గ్రామంలో ప్రచార పర్వంలో కత్తెర గుర్తు పార్టీ అభ్యర్థి దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కత్తెర గుర్తు పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కత్తెర గుర్తు అభ్యర్థి దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో గడపగడప తిరుగుతూ గ్రామ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓటర్ల చెప్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి




దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తానని, మహిళల కోసం గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు, గ్రామ ప్రజల కోసం పలు సౌకర్యాలు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాల్లో చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామ ప్రజల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందే విధంగా తన వంతు కృషి చేస్తానని వారన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తే కవ్వగుడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు తీసుకు వెళ్తానని మహిళలు గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిగా గుర్తించి కత్తెర గుర్తుకు ఓటు వేసి మరో మారు భారీ విజయంతో సర్పంచ్ గా గెలిపిస్తారని కోరుతున్నానని వారన్నారు. గతంలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని మరో మారు అవకాశమిస్తే మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని ప్రజలకు తెలుపుతున్నారు. ప్రజల స్పందన చాలా బాగుందని తప్పనిసరిగా మరోమారు గ్రామ సర్పంచిగా నాకు అవకాశం ఇస్తారని భారీ మెజార్టీతో గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# శంషాబాద్ మున్సిపాలిటీ బిల్ కలక్టర్ పై స్థానికుల ఫిర్యాదు

- ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకోసం లక్షలు వసూలు చేసినట్టు స్థానికుల అరోపణ
బిల్ కలక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి
మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేసిన స్థానికులు

**నమస్తే భారత్ , రాజేంద్ర నగర్, డిసెంబర్ 04,**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 163 లో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వగా మిగిలిన 24 ప్లాట్లు కబ్జా విషయం తెలిసిందే. అయితే ప్లాట్ల కబ్జా కు 10వ వార్డు లో మున్సిపాలిటీ బిల్ కలక్టర్ గా పని చేస్తున్న రాజశేఖర్ కబ్జా దారులకు సహకరించడంమే కాకుండా పెద్ద మొత్తంలో డబ్బు వాసుల్ చేసినట్టు అరోపనలు వినిపిస్తున్నాయి. అమయక నిరుపేద ప్రజల నుండి ఇందిరమ్మ



ఇంటి స్థలం ఇప్పిస్తామని లక్షలు వసూలు చేసిన దలారులకు సహకరించినట్టు స్థానికంగా రాజశేఖర్ పై అరోపనలు వినిపిస్తున్నాయని శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్‌రావు కు స్థానికులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ఇందిరమ్మ కాలనీలో కబ్జాకు గురైన ప్లాంట్లను పరిశీలించిన శంషాబాద్ తహసిల్దార్ రవిందర్ దత్ త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా కబ్జా చేసిన ప్లాట్లకు బిల్ కలక్టర్ సహకరించారని అరోపనలతో స్థానికులు రాజశేఖర్ పై ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మ గంటి అంజయ్య, రాచమల్ల జయసింహ, బాత్కు శ్రీనివాస్, బెదిరిపాటి సుధాకర్, రాచమల్ల రాజు, ఉప్పర అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మరణించిన సెక్యూరిటీ గార్డు

మృతుని కుటుంబానికి రూ,, 3 లక్షల 20 వేలు అందజేత
రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి





**నమస్తే భారత్,రాజేంద్రనగర్. డిసెంబర్ 04,**

విధినిర్వహణలో మరణించిన సెక్యూరిటీ గార్డ్ కు మూడు లక్షల ఇరవై వేల రూపాయల అందించడం జరిగిందని ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో వెంకటేశ్వర కాలనీలో దిలీప్ కుమార్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా సత్య దుర్గా కంపెనీ లో సెక్యూరిటీ గార్డుగా శివధాని యాదవ్ వయసు 58 సంవత్సరాలు, స్వస్థలం రోతోస్, దవాయి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి విధులు నిర్వహిస్తూ కంపెనీలో మరణించడం జరిగిందని. కంపెనీలో కార్మికుడు మరణించాడని సమాచారం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కంపెనీ దగ్గరికి వెళ్లి తోటి కార్మికులతో మాట్లాడి మరణించిన కార్మికులనీకి భార్య ముగ్గురు ఆడపిల్లలు బీహార్ లోని సొంత గ్రామంలో ఉన్నారని తెలుసుకోవడం జరిగింది. కంపెనీ యజమాని ఎం.వి. కొండారెడ్డి తో మాట్లాడి మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని రూ.3లక్షల20 మాట్లాడి డిడి ద్వారా ఇప్పించడం జరిగిందన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ అయినా దిలీప్ కుమార్ ని బీహార్ లోని వారి సొంత గ్రామానికి డెడ్ బాడీని తీసుకుపోయే ఖర్చంత భరించాలని చెప్పడం జరిగిందన్నారు.కాటేదాన్ లో అనుమతి పరిశ్రమలలో యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# పారిశుద్ధ్య పనులు వేగవంతం

- కాలవల పూడికను తీస్తున్న కార్మికులు
- కాలువల పూడిక పనులను చేపిస్తున్న సూపర్వైజర్



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం పట్టణంలోని శివారు ప్రాంతమైన రాజుపేట కాలనీలో గత కొన్ని రోజులుగా మురికి కాలువలను పూడిక తీపిస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేస్తూ రాజుపేట కాలనీ స్వచ్ఛ భద్రాద్రిగా నిరంతరం కష్టిస్తున్న సూపర్వైజర్ కార్మికుల సమన్వయ పని విధానం స్థానిక ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ పనుల పంపకాలను ఈవో శ్రీనివాసరావు భద్రాచలం ప్రాంతాన్ని స్వచ్ఛ భద్రాచలం గా మార్చే ప్రయత్నంలో భాగంగా కార్మికులకు సూపర్వైజర్లను సమన్వయం చేస్తూ పని విభజన చేసి అతివేగవంతంగా పారిశుద్ధ్య పనులను భద్రాచలం పట్టణంలో చేపట్టడం హర్షనీయమైన విషయంగా స్థానికులు చెప్తున్నారు ఏరోజుకారోజు చెత్తను తీసుకువెళ్లడం రోడ్లన్నీ ఎటువంటి చెత్త లేకుండా చేయటం అలాగే ఎక్కడ నీళ్లు నిలువ లేకుండా మురికి నీరు ని పల్లపు ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టడం పట్ల ఈవోని పలువురు అభినందిస్తున్నారు.

# షాద్ నగర్ లో కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించిన

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,
- ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య వర్ధంతి





**నమస్తే భారత్ షాద్ నగర్ డిసెంబర్04:**షాద్ నగర్ పట్టణంలో వాసవి కనక పరమేశ్వరి దేవాలయం ఆవరణ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ,పాల్గొన్న వారు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కో%శీ%కళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మల్లిపెద్ది శ్రీనివాస్ ,గౌరవ అధ్యక్షుడు పెద్ది రాం మోహన్,మాజీ అధ్యక్షుడు సరాపు రమేష్ కుమార్,, ,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్,జ్రుమద్ ఖాన్,కృష్ణా రెడ్డి, దామోదర్ రెడ్డిస్ మురళీమోహన్(అప్పి), యాదిగిరి యాదవ్, నల్లమోని శ్రీధర్,ముబారక్ అలీ ఖాన్, అర్జున్ లక్ష్మణ్,షఫీద్దిన్,మాధవలు యాదవ్ జగదీశ్వర్,పోల శశి దర్, యంసాని శ్రీనివాస్, బండారు ఆనంద్, మాణిక్యం,రాం మోహన్, దండు శంకర్, సూర్య నారాయణ , నాగరాజు,తదితరులు పాల్గొన్నారు..

# ఏడుపాయల్లో ఘనంగా అమ్మవారి పల్లకీ సేవ



**మెదక్, డిసెంబర్ 04(నమస్తే భారత్ ప్రతినిధి):** తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి అమ్మవారి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అత్యంత సుందరంగా విద్యుత్ కాంతులతో రంగు రంగు పూలతో అలంకరించారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పల్లకి సేవ ఏడు పాయల పురమాడ వీధుల్లో ఉరెంగింపుగా తీసుకు వెళ్ళారు.దీనితో ఏడుపాయల ప్రాంతం భక్తి పారవశ్యంతో మునిగి పోయింది. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం,
డిసెంబర్ 05, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# మునిరంగ స్వాముల ఆశీస్సులతో బండలాగు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ తుగ్గలి నాగేంద్ర

**తుగ్గలి (నమస్తే భారత్):-** తుగ్గలి మండల లింగనేమిదొడ్డి మునిరంగ స్వాముల ఆశీస్సులతో బండలాగు పోటీలను ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ జాతరలో తిమ్మగురు స్వామి%-%మునిరంగ స్వాముల ఆశీస్సులతో బండలాగు పోటీలను ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ గారు తుగ్గలి నాగేంద్ర ప్రారంభించారు. సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు, ప్రాంతీయ ఉత్సవాల అభివృద్ధికి తన కట్టుబాటును మరోసారి చాటుతూ, భక్తులు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై, ప్రతి కార్యక్రమంలో ప్రజాసన్నిహిత నాయకత్వాన్ని ప్రదర్శించిన ఆయన సందర్శన జాతర వేడుకలకు మరింత విశిష్టతను తీసుకొచ్చింది.





# కార్మికులకు జీవో నెంబర్ 14 ని అమలు చేసి వేతనాలు అమలు చేయాలి

**కార్మికులు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు**

**రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**నమస్తే భారత్,రాజేంద్రనగర్ డిసెంబర్ 04**
రాజేంద్రనగర్ మండల పరిధిలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులు నాకు అన్యాయం జరుగుతుందని ఫోన్ ద్వారా రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే కార్మికుల దగ్గరికి వెళ్లి అధికారులతో మాట్లాడడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా 50 మంది కార్మికులు హౌస్ కీపింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులకు నేరుగా సంస్థ నుండి బ్యాంకులో జీతాలు ఇచ్చేవారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కాంట్రాక్టు ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాంట్రాక్ట్ పద్ధతిలో వేతనాలు అమలు చేస్తే ఈఎస్ఐ,పిఎఫ్ కట్ చేసి కార్మికులకు వచ్చే 11 వేల రూపాయలతో ఏవిధంగా బతుకుతారని అధికారులకు వివరించడం జరిగింది. కాంట్రాక్టు పద్ధతిలో కాంట్రాక్టర్ కు ఇవ్వడంతో కార్మికులు ఎన్ఎంఆర్ పద్ధతిలో రారు కదా కాబట్టి కార్మికులకు జీవో నెంబర్ 14 ని అమలు చేసి వేతనాలు అమలు చేయాలని అధికారులను కోర డం జరిగింది. అధికారులు మేము సీఈఓ గారి దృష్టికి తీసుకు పోయి పరిష్కారం విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.






# సీఎం పర్యటనతో హుస్నాబాద్‌కు ఒరిగిందేమీ లేదు

**చిగురుమామిడి, డిసెంబర్ 4 :** హుస్నాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని, గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అని, అయినప్పటికీ 96శాతం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి అందులో ఒక టీఎంసీ వరకు నీళ్లు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుర్చీ వేసుకొని గౌరవల్లిని పూర్తి చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ నిరూపించుకున్నాడన్నారు. రిజర్వాయర్ కాలువల సేకరణ నిర్మాణానికి సంబంధించిన రూ.200 కోట్లు కేటాయించిన విషయాన్ని నియోజకవర్గ ప్రజలు మర్చిపోరన్నారు. కాలువలకు రూ.437 కోట్లు కేటాయించినట్లు చెప్పుకోవడం తప్పా ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ తట్టడి మట్టి కూడా తీయలేకపోయారని ఎద్దేవా చేశారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా గండిపల్లిని సందర్శించి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తారని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లు గడిచిన గండిపల్లి ఊసు కూడా ఎత్తలేదన్నారు. 2014 ముందు హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేదని అనంతరం ఎలా మారిందని ప్రజలందరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని అనడం విడ్డూరమని, సీఎం, మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎలాంటి అభివృద్ధి జరగనిదే హుస్నాబాద్ పట్టణానికి జాతీయ అవార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గం తో పాటు సాధ్యమైనంత అభివృద్ధి చేశామే తప్ప, ఏనాడూ కమిషన్ లకు కక్కుర్తి పడలేదని చెప్పారు. దమ్ముంటే ఆరు నెలల్లో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి పనులన్నీ పూర్తి చేయా లని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయ లేక 420 హామీలను నెరవేర్చలేక గ్రామపం చాయతీ ఎన్నికలలో ఓడిపోతామని భయంతోనే సీఎం జిల్లా పర్యటన చేస్తూ బహిరంగ సభలు పెడుతున్నారని మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్ప సీఎం బహిరంగ సభలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.5649 కోట్ల అభివృద్ధి, రూ.3427 కోట్ల సంక్షేమాన్ని అందిం చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. గౌరవెల్లి భూ నిర్వాసితులను రెచ్చగొట్టి ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇప్పిస్తానని చెప్పిన మంత్రి పొన్నం ఇప్పుడు కేవలం రూ.15 లక్షలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మానస, మంగ, అన్వర్ ఫాషా, సుద్దాల చంద్రయ్య, గంగం మదన్ మోహన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగం రజిత, చిగురుమామిడి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, పెనుకుల తిరుపతి, బెజ్జంకి లక్ష్మణ్, ఎండి సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, పన్యాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఒకే

# ఐబొమ్మ రవికి జాబ్ ఆఫర్‌పై స్పందించిన డీసీపీ

**హైదరాబాద్:** ఐ బొమ్మ రవి విచారణలో రోజుకొక కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. టీవీ9తో మాట్లాడిన సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు కేసు పురోగతిపై పలు కీలక విషయాలను వెల్లడించారు. ఐ బొమ్మ రవిలో తప్పు చేశానన్న పశ్చాత్తాపం లేదని.. ఆయన చెప్పాలనుకున్నదే చెప్పినట్లు వివరించారు. టెక్నికల్ ఎవిడెన్స్ ముందుపెట్టాక కొన్ని ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎనిమిది రోజుల కస్టడీలో రవి ఇచ్చిన కన్ఫెషన్ ఆధారంగా సాక్ష్యాలు సేకరణ జరుగు తోందని చెప్పారు. రవి మూడు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని డీసీపీ తెలిపారు. ఆ ప్రమోషన్‌ల ద్వారా వచ్చిన డబ్బుతోనే అతను లావిష్ లైఫ్‌స్టైల్‌కు అలవాటు పడ్డాడని పేర్కొన్నారు. డబ్బు లావా దేవీలకు సంబంధించి ఇంకా సమాచారం రవి వద్దనే ఉందని.. అందుకే మరోసారి కస్టడీ పిటిషన్ దాఖలు చేశామని అరవింద్ బాబు అన్నారు. రవికి సంబంధించిన పలు ఆర్థిక లింకులు ఇంకా బయటపడాల్సి ఉందని తెలిపారు.రవికి పోలీస్ డిపార్ట్ మెంట్ జాబ్ ఆఫర్ ఇచ్చిందని బయట జరుగుతున్న ప్రచారంపై కూడా డీసీపీ స్పందించారు."ఐ బొమ్మ రవికి మేము ఎలాంటి జాబ్ ఆఫర్ ఇవ్వలేదు. బయట ఊహాగానాల్లో నిజం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవికి చెందిన ప్రాపర్టీలు హైదరాబాద్, విశాఖపట్నంలో గుర్తించినట్లు డీసీపీ వెల్లడించారు. అంతేకాకుండా ఐ బొమ్మతో అనుబంధంగా పనిచేస్తున్న మిర్రర్ సైట్లను పూర్తిగా మూసివేసినట్లు తెలిపారు. డీసీపీ అరవింద్ బాబు వ్యాఖ్యలతో కేసు దర్యాప్తు మరో దశకు చేరుకుందని స్పష్టమవుతోంది. రవి ఆర్థిక లింకులు, ప్రమోషన్ నెట్‌వర్క్, లావాదేవీలపై పూర్తి వివరాలను పోలీసులు రాబడుతున్నారు.



# పుష్ప 2 తొక్కిసలాట ఘటన.. కన్నీళ్లు పెట్టిడైవర్ట్ చేస్తున్నాం

**హైదరాబాద్:** పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. 10 ఏళ్ల ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. బుధవారంతో ప్రమాదం జరిగి ఏడాది పూర్తయింది. ప్రమాదం జరిగి సంవత్సరం అయినా కూడా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. ఇప్పటికీ మాట్లాడలేకుండా.. నడవలేకుండా ఉన్నాడు. కొడుకు ఆరోగ్య పరిస్థితిపై శ్రీతేజ్ తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పరిస్థితి గురించి చెబుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఆయన ఏబీఎన్‌తో మాట్లాడుతూ... 'నా భార్యను కోల్పోయి ఏడాది అయింది. శ్రీ తేజ్‌కు గత నాలుగు నెలల నుంచి ఇంటి వద్దనే చికిత్స అందిస్తున్నాం. ఇంటి వద్ద చికిత్స కష్టతరంగా మారింది. ట్రీట్మెంట్ కోసం గత 15 రోజులుగా మళ్లీ రీహాబిలిటేషన్ సెంటర్‌కు తీసుకు వస్తున్నాము. అల్లు అర్జున్ మా బాబు శ్రీ తేజ్ వైద్య ఖర్చుల విషయంలో అన్ని విధాల సాయంగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీ తేజ్ మాట్లాడటం లేదు... ఎవర్నీ గుర్తు పట్టడం లేదు. అమ్మ ఏదీ అని ఒక్కోసారి మా పాప అడుగుతూ ఉంది. ఆ సమయంలో వేరొక విషయాలు చెప్పి డైవర్ట్ చేస్తున్నాం.శ్రీ తేజ కోలుకోకపోవడంతో ఉద్యోగం మానేశా. ఎప్పుడు కోలుకుంటాడో డాక్టర్లు చెప్పడం లేదు. భార్య దక్కలేదు.. కనీసం కుమారుడినైనా కాపాడుకోవాలని భావిస్తున్నాం. పెరిగిన ఖర్చులు కూడా భరిస్తామని అల్లు అర్జున్ హామీ ఇచ్చారు' అని అన్నారు. కాగా, శ్రీ తేజ్ ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం గతంలో అల్లు అర్జున్, అల్లు అరవింద్ 75 లక్షల రూపాయలు సాయం చేశారు. అంతేకాదు.. భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవటానికి 2 కోట్ల రూపాయలు అకౌంట్‌లో డిపాజిట్ చేసినట్లు నిర్మాత దిల్ రాజు తెలిపారు.



# సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్ సైట్లు హ్యాక్




**హైదరాబాద్, డిసెంబర్ 4:** సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులకే సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఏకంగా పోలీస్ శాఖకు చెందిన రెండు వెబ్‌సైట్లను కేటుగాళ్లు హ్యాక్ చేశారు. సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్‌సైట్లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. దీంతో వారం రోజులుగా రెండు కమిషనరేట్ల పోలీస్ వెబ్ సైట్లు పని చేయని పరిస్థితి. వెబ్ సైట్లలో మాల్వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల వివరాలతో పాటు పోలీస్ అధికారుల కాంటాక్ట్ నంబర్లు కూడా హ్యాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. దీంతో రెండు కమిషనరేట్ల ఐటీ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. సమస్యను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాయి.వెబ్ సైట్ల పునరుద్ధరణకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ () పర్యవేక్షణలో ఢిల్లీకి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు అప్డేట్ చేయిస్తున్నారు. మరోసారి హ్యాకింగ్‌కు గురి కాకుండా అధునాతన ఫైర్వాల్స్ ఐటీ టీమ్ ఆడిట్ చేస్తోంది. రెండు కమిషనరేట్లకు చెందిన వెబ్‌సైట్లకు హ్యాకింగ్ చేసిన ముఠాను పట్టుకునేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కీలక లేఖ




**హైదరాబాద్, డిసెంబర్ 4:** మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు.కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు.కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్ నివాసంలో ఏసీబీ సోదాలు



**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ నివాసంలో ఏసీబీ సోదాలు () నిర్వహిస్తున్నది. ఆయనపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఆరు బృందాలతో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. రాయ్‌దుర్గ మై హోమ్ భుజ, బాలానగర్, రంగారెడ్డి కలెక్టరేట్ తోపాటు జిల్లాలో ఆరు చోట్ల సోదాలు చేస్తున్నారు. శ్రీనివాస్ సోదరుడు, బంధువులు ఇండ్లలో తనిఖీలు చేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ భారీగా అక్రమాస్తులు సంపాదించినట్లు గుర్తించారు. అదేవిధంగా పలు చోట్ల షెల్ కంపెనీల పేరుతో వ్యాపారాలు చేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో ఒక రైస్ మిల్లు కూడా ఉన్నట్లు గుర్తించారు.

# హైదరాబాద్‌లో చలాన్లపై డిస్కౌంట్



**హైదరాబాద్ :** మీ వాహనంపై ఎన్ని ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయి.? ఎక్కువ చలాన్లు ఉన్నాయని డిస్కౌంట్ వచ్చాక కడదామని చూస్తున్నారా.? ఈ మధ్య సోషల్ మీడియాలో ట్రాఫిక్ చలాన్లపై భారీగా రాయితీలు ఇచ్చారంటూ వార్తలు వచ్చాయి. అవి చూశారా.? అయితే మీరు పప్పులో కాలేసినట్టే. గత కొన్నిరోజులుగా ట్రాఫిక్ చలాన్లపై భారీగా రాయితీలు ఇస్తున్నారంటూ ఇంట ర్నెట్‌లో వచ్చిన వార్తలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. అదంతా పూర్తిగా అవా స్తవం అని తేల్చి చెప్పారు. ప్రజలు ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దని పోలీసులు సూచి ంచారు.ముఖ్యంగా డిసెంబర్ 13న ట్రాఫిక్ చలాన్లపై 100 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై పోలీసులు స్పష్టతనిచ్చారు. తమ ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసి క్లారిటీ ఇచ్చారు. డిసెంబర్ 13న ట్రాఫిక్ చలాన్లకు సంబంధించి ఎలాంటి లోక్ అదాలత్‌ను నిర్వహించడం లేదని పోలీసులు పూర్తి క్లారిటీ ఇచ్చారు. అలాంటి అధికారిక నోటిఫికేషన్ కూడా ఏది జారీ కాలేదని అన్నారు. కావున ప్రజలు ఇలాంటి ఫేక్ న్యూస్‌లు చూసి మోసపోవద్దు అని.. ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీలు లేవని తేల్చి చెప్పారు. ప్రస్తుతం దీనిపై అధికారిక ప్రకటన ఏది లేదని.. తప్పుడు సమాచారాన్ని ఫార్వార్డ్ చేయకుండా.. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటు ఇటీవల ట్రాఫిక్ చలాన్లపై రాయితీలు ప్రకటించడం సరికాదని.. అలా చేస్తే వాహనదారుల్లో ఎలాంటి భయం ఉండదని.. నిబంధనల ఉల్లంఘన ఇంకా ఎక్కువ జరుగుతుందని హైకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే.

# పవన్ మాటలను వక్రీకరిస్తూ ప్రజల మనోభావాలతో ఆడుకోరాదు




**ధర్మవరం(అనంతపురం):** రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ మాటలను వక్రీకరించి ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిదికాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు రెండు తెలుగురాష్ట్రాలూ సమానమే అన్నారు. ఆయన ఎప్పుడూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధిని కోరుకుంటారన్నారు. కోనసీమ ఎప్పుడూ పచ్చదనంతో ఉండేది,ఈ పచ్చదనం గురించి ఆంధ్ర, తెలంగాణ ప్రజలు చర్చించుకునే వారు అన్నారే కానీ ఎక్కడా తెలంగాణ ప్రజల వల్ల అన్యాయం జరిగిందని అనలేదన్నారు. దీనిని వక్రీకరించడం బావ్యం కాదన్నారు. అదేవిధంగా పేర్నినాని లాంటి వాళ్లు తిన్నింటి వాసాలు లెక్కపెడతారని గ్రహించిన ఆంధ్ర ప్రజలు ఆయనకు, ఆయన పార్టీకి గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జ్ఞానోదయం కాలేదని మండిపడ్డారు. త్వరలో వైసీపీకి గోరీ కట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు.

## వందే భారత్‌కు ప్రశాంతి నిలయంలో స్టాపింగ్





**గుంతకల్లు(అనంతపురం):** కలబురగి–బెంగళూరు–కలబురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లోనూ నిలపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలును జనవరి 2వ తేదీ నుంచి ఎస్‌ఎస్‌పీఎన్ స్టేషన్‌లో రెండు నిమిషాలసేపు స్టాపింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఈ రైలు వేళలను కూడా సవరించినట్లు తెలిపారు. కలబురగి–బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (నం. 22231) ఉదయం 5–15 గంటలకు కలబురగిలో బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరుకు చేరేది.ఇకపై ఈ రైలు ఉదయం 6–10 గంటలకు బయలుదేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22232) బెంగళూరులో 15 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, మునుపటి సమయంలోనే గమ్యస్థానానికి చేరుతుందన్నారు. ఇదేవిధంగా యశ్వంతపూర్–మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్ (నం. 17212) బెంగళూరులో జనవరి 1 నుంచి మధ్యాహ్నం 1–15 గంటలకు కాకుండా 12–45 గంటలకే బయలుదేరుతుందన్నారు.కానీ గమ్యస్థానానికి యథా ప్రకారంగానే చేరుతుందన్నారు. బెంగళూరు–భువనేశ్వర్ మధ్య నడిచే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (నం. 18464)ను గిద్దలూరు స్టేషన్ నుంచి డోన్ స్టేషన్ వరకూ సమయాలను మార్పుచేసినట్లు తెలియజేశారు. ముంబై–కోయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్ (నం. 11013) జనవరి 1 నుంచి ధర్మవరం నుంచి ధర్మపురం స్టేషన్ వరకూ వేళలను స్వల్పంగా మార్పుచేసినట్లు వివరించారు.

# పదవి పోయిన తర్వాత ఏపీలో ఎన్ని రోజులు ఉన్నావ్ జగన్



**విజయనగరం , డిసెంబరు 4 :**వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. (గురువారం) విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు హోంమంత్రి అనిత.జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు

# ఏపీకి మరో పిడుగులాంటి వార్త



**అమరావతి:** నైరుతి బంగాళాఖాతంలోని వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడి పశ్చిమ దిశగా కదులుతోందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. ఇది ఈ రోజు అల్పపీడనంగా బలహీనపడు తుందని వెల్లడించింది. ఈ ప్రభావంతో తమిళనాడులో మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయని వెల్లడించింది. ఏపీలో గురువారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.దిత్వా తుపాను ప్రభావంతో ఇప్పటికే శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. గూడూరులో వర్షం దంచి కొడుతోంది. చిల్లకూరు జాతీయ రహదారి నీటమునిగింది. గూడూరులో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. గూడూరు, పారిచర్లవారి పాలెం, విందూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పంబలేరు, ఉప్పుటేరు వాగులు పొంగిపొర్లుతున్నాయి, వాకాడు బ్యారేజ్ 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. గూడూరు దైవాలదిబ్బ నుంచి స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రారంభం



**పల్నాడు జిల్లా, డిసెంబర్ 4:** అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ (గురువారం) ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు.అందుకే ఆలస్యం: మంత్రి నారాయణగత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని.. ఇక్కడ కూడా ఏడాది కాలంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# అంతా రాజకీయాల కోసమే పరకామణి కేసుపై జగన్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్ 4:** పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాటాడుతూ. పరకామణి కేసులో దొరికింది 9 డాలర్లు అని.. ప్రాయశ్చిత్తంగా రూ.14 కోట్ల ఆస్తులను టీటీడీకి ఇచ్చారని తెలిపారు. దొంగ దొరకగానే కేసు నమోదైందని.. తిరుపతి కోర్టులో చార్జ్ షీట్ వేశారని తెలిపారు. మెగా లోక్ అదాలత్‌లో కేసును పరిష్కరించారని అన్నారు. జ్యుడిషియల్ విచారణ జరిగాక.. మళ్లీ కేసును తెరపైకి తెచ్చారని మండిపడ్డారు.రాజకీయాల కోసం ఇదంతా తిరగదోడుతున్నారని మండిపడ్డారు. పరకామణి దొంగ.. జీయర్ స్వామి మఠంలో క్లర్క్‌గా పనిచేశారని అన్నారు. పరకామణి లెక్కింపులో ఎన్నో ఏళ్లుగా ఉన్నారని తెలిపారు. తిరుమల హుండీ లెక్కింపును తాము పారదర్శకం చేశామని వెల్లడించారు. పరకామణిలో ప్రతిచోట సీసీ కెమెరాలు పెట్టించామన్నారు. తిరుమలలో పారదర్శక వ్యవస్థ సృష్టిస్తే తమపై నిందలా అంటూ వ్యాఖ్యలు చేశారు. పరకామణి కేసు పట్టుకున్న వ్యక్తిని మరణించేలా చేశారన్నారు. చోరీ చేస్తున్న దొంగను పట్టుకోవడం నేరమా అంటూ మాజీ సీఎం జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రైతుల పరిస్థితి దారుణం.సేవ్ ఆంధ్రప్రదేశ్ అనేలా రాష్ట్రంలో పాలన ఉందని ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో వ్యవసాయాన్ని పండగ చేశామని.. పండగలా ఉన్న వ్యవసాయాన్ని దండగలా ఈ ప్రభుత్వం మార్చిందని మండిపడ్డారు. 19 నెలల చంద్రబాబు పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయన్నారు. తుఫానుతో నష్టపోయిన రైతులకు ఒక్క పైసా రాలేదని అన్నారు. తుఫాను కంటే ముందే కొనాల్సిన పంటల కొనుగోలు చేయలేదని ఫైరయ్యారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఇవ్వలేదని ఆరోపించారు.రైతులకు హక్కుగా ఉన్న పంట బీమా పథకాన్ని రద్దు చేశారని.. కేజీ అరటిపండ్లు అర్ధ రూపాయంటే రైతులు ఎలా బతకాలని ప్రశ్నించారు. తమ హయాంలో అరటి, చీని రైతుల కోసం ప్రత్యేక రైళ్లు నడిపామని.. ఏపీ నుంచి ఢిల్లీ, ముంబైకి రైళ్లలో 3లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేశామని చెప్పుకొచ్చారు. రైతులకు ఏ పంటకూ మద్దతు ధర వచ్చే పరిస్థితి లేదన్నారు. తమ హయాంలో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజీలను మూసేశారని.. ఈక్రాప్ వ్యవస్థను చంద్రబాబు భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు.

# నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే సునీత తోపువి కోతలే తప్ప చేతలుండవు



**అనంతపురం:** తాను తోపునని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డివి మాటల్లో కోతలు తప్పా... చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్, సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తోపుదుర్తి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని తెలిపారు.పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న ఓ దద్దమ్మ వీటిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ప్రకాష్ రెడ్డి ఎక్కడ చూసినా కమీషన్ల కక్కుర్తితో టీడీపీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. ఆయన సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్థుడు.. ఆ సైకో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అంటూ నిప్పులు చెరిగారు.విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం ఆగిపోయి పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టామన్నారు. నిర్ణీత కాలంలోనే పూర్తి చేశామని, ప్రారంభోత్సవం కాస్త ఆలస్యమైందన్నారు. ఈ సబ్ స్టేషన్‌తో తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాల్లోని సుమారు రెండు వేల మంది ప్రజలు, రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడతానని, ఇప్పుడు ఓట్లు వేసినా, వేయకపోయినా అందరూ తన వారే అన్నారు.గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి రోడ్డు వేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో రూ.80 కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం, తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో గతంలో పార్టీని చూశారని.. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండకూడదన్నారు. గ్రామంలో మారెమ్మ ఆలయ నిర్మాణంతో పాటు పలు పనుల గురించి తన దృష్టికి తీసుకొచ్చారని... త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే.. గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం వెంకయ్యనాయిడు కీలక వ్యాఖ్యలు



**కృష్ణా , డిసెంబరు 4 :** తెలుగు భాషపై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం ఇస్తామంటేనే తెలుగు చదువుతారని వ్యాఖ్యానించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీలో కృష్ణా తరంగ్ – 2025 ఉత్సవాలను ఇవాళ(గురువారం) ప్రారంభించారు. రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషను ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర, ప్రత్యుత్తరాలు చేసేలా ఉండాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. అదే రామోజీరావుకి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.ఇంగ్లీష్ వాళ్లు వారి భాషను అధికార భాషగా ఏర్పాటు చేసుకుని పాలన చేశారని... మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేసుకోవాలని సూచించారు. భారతీయ భాషలను కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. మెడికల్, ఇంజనీరింగ్ బోధన ఆయా మాతృభాషల్లో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మనకు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు.ఇంగ్లీష్ మాట్లాడితేనే గొప్ప అని కొంతమంది భావిస్తున్నారని.. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని... ఆ తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలని కోరారు. తాను చదువుకునే రోజుల్లో తెలియక హిందీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నానని గుర్తుచేశారు. తాను వీధి బడిలో చదువుకుని... ఉప రాష్ట్రపతి వరకు వెళ్లానని తెలిపారు. దేశంలో 22 భాషలు ఉన్నాయని... రాజ్యసభలో ఈ భాషల్లోనైనా మాట్లాడవచ్చనే ఉత్తర్వులు ఇచ్చామని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# విశాఖ సమ్మిట్‌తో 50 వేల ఉద్యోగాల అవకాశాలు



**అమరావతి, డిసెంబరు 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం (గురువారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని తెలిపారు మంత్రి కందుల దుర్గేశ్.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు: మంత్రి టీజీ భరత్‌నర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఎంవోయూలు ఫాలోఅప్‌కు గురువారం) రివ్యూ జరిగిందని తెలిపారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్.ప్రపం చం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం,
డిసెంబర్ 05, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఇండిగో విమాన సర్వీసుల రద్దు దేశవ్యాప్తంగా కలకలం

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా పలు ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో విమాన సర్వీసులు రద్దు కావడం కలకలానికి దారితీసింది. సిబ్బంది కొరత కారణంగా నేడు కూడా ఫ్లైట్ సర్వీసుకు ఆటంకాలు ఏర్పడ్డాయి ఢిల్లీ, ముంబై, హైదరబాద్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో ఫ్లైట్స్ క్యాన్సిల్ అయ్యాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో గురువారం 30 ఫ్లైట్లు, హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో మరో 33 సర్వీసులు క్యాన్సిల్ అయ్యాయి. ఈ రోజు సుమారు 170 ఫ్లైట్ సర్వీసులు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉన్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. సేవల్లో తీవ్ర ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని అంగీకరించిన ఇండిగో కస్టమర్లకు క్షమాపణలు తెలిపింది. కార్యకలాపాలకు సంబంధించి అనుకోని ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు, చలికాలంలో షెడ్యూలింగ్ మార్పులు, ప్రతికూల వాతావరణం, ఏవియేషన్ వ్యవస్థలో రద్దీ, పైలట్‌ల డ్యూటీలకు సంబంధించి కొత్త నిబంధనల వంటివి సమస్యను మరింత పెంచాయని పేర్కొంది. పరిస్థితులను చక్కదిద్దేందుకు షెడ్యూల్‌లో మార్పులు చేశామని తెలిపింది. మరో 48 గంటల్లో అంతా చక్కదిద్దుకుంటుందని భరోసా ఇచ్చింది.ప్రస్తుతం ఇండిగో రోజూ దాదాపు 2200 ఫ్లైట్ సర్వీసులు నిర్వహిస్తోంది. 90 దేశీయ, 40 విదేశీ గమ్యస్థానాలకు ఫ్లైట్ సర్వీసులను నిర్వహిస్తోంది. అయితే, సిబ్బంది కొరత కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్టు సంబంధిత




వర్గాలు తెలిపాయి. సవరించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ నిబంధనల కారణంగా సిబ్బందికి కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. పైలట్‌లకు డ్యూటీ భారం తగ్గించి మరింత విశ్రాంతిని ఇచ్చేలా డ్యూటీ షెడ్యూల్ కోసం ఈ నిబంధనలను రూపొందించారుఇక ఇండిగో సేవల్లో ఆటంకాల నేపథ్యంలో డీజీసీఏ గురువారం అత్యవసర సమావేశం నిర్వహించింది. అంతకుముందే ఈ అంశంపై విచారణ కూడా ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితికి కారణాలను, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఓ నివేదిక ఇవ్వాలని ఇండిగోను ఆదేశించిందిడీజీసీఏకు ఇండిగో గతంలో ఇచ్చిన సమాచారం ప్రకారం, నవంబర్‌లో మొత్తం 1232 ఫ్లైట్ సర్వీసులు రద్దయ్యాయి. వీటిలో ఫ్లైట్ డ్యూటీ టైమ్ పరిమితుల వల్ల 755, ఎయిర్‌పోర్టులో ఆంక్షల కారణంగా 258 రద్దయ్యాయి. ఏటీసీ వ్యవస్థ వైఫల్యం కారణంగా 92, ఇతరత్రా కారణాల వల్ల 127 విమానాలు రద్దయ్యాయి. సమయపాలనకు సంబంధించి ఎయిర్‌లైన్స్ పనితీరు అక్టోబర్‌లో 84.1 శాతం నుంచి నవంబర్‌లో 67.7 శాతానికి చేరుకుంది.కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనల ప్రకారం, పైలట్‌లకు వారంలో 48 గంటల పాటు విశ్రాంతిని ఇవ్వాలి. గతంలో రాత్రి పూట ఆరు ల్యాండింగ్స్‌కు అనుమతి ఉండగా ప్రస్తుతం వాటిని రెండుకు కుదించారు. ఈ నిబంధనలను ఎయిర్‌లైన్స్ సంస్థలు గతంలో వ్యతిరేకించాయి. ఇక సవరించిన నిబంధనల తొలి దశ జులై 1న నుంచీ అమల్లోకి వచ్చింది. రెండో దశ రూల్స్ నవంబర్ 1 నుంచి అమల్లో ఉన్నాయి.

# ప్రతిపక్ష నేతను ఎందుకు కలవనివ్వడం లేదు – పుతిన్ పర్యటనకు ముందు రాహుల్ విమర్శలు

**ఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం సాయంత్రం భారత్‌కు రానుండగా, అందుకు కొన్ని గంటల ముందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. విదేశీ అతిథులు భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవకూడదని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోందని రాహుల్ ఆరోపించారు. ఇది పూర్తిగా అసురక్షిత భావ ఫలితమని ఆయన తెలిపారు.రాజధాని దిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, “విజిటింగ్ డిగ్నిటరీలు సాధారణంగా ప్రతిపక్ష నేతను కూడా కలుస్తారు. ఇది చాలా కాలంగా ఉన్న పార్లమెంటరీ సంప్రదాయం. వాజపేయి గారి సమయంలోనూ, మన్మోహన్ సింగ్ గారి సమయంలోనూ ఇదే జరిగింది. కానీ ప్రస్తుతం ఈ సంప్రదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రిత్వశాఖ పాటించడం లేదు” అంటూ విమర్శించారు.విదేశీ అతిథులు భారత్‌కు వచ్చినప్పుడు, తాను విదేశాలకు వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వం ప్రతిపక్ష నేతను కలవొద్దని సూచిస్తోందనే సందేశం వస్తోందని రాహుల్ పేర్కొన్నారు. “మేం కూడా భారత్‌ను ప్రాతినిధ్యం వహిస్తున్నాం. కేవలం ప్రభుత్వం మాత్రమే దేశాన్ని సూచించదు. విదేశీ నాయకులు ప్రతిపక్ష అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం” అని చెప్పారు. ప్రభుత్వం ఇలా ఎందుకు చేస్తోందని అడిగిన ప్రశ్నకు



రాహుల్, “ఇది వారి అసురక్షిత భావం తప్ప మరేం కాదు” అని సమాధానమిచ్చారు.కేంద్రంపై ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా స్పందించారు. “విజిటింగ్ డిగ్నిటరీలు ప్రతిపక్ష నేతను కలవడం ప్రోటోకాల్. ప్రజాస్వామ్యంలో కొన్ని నిబంధనలు, సంప్రదాయాలు ఉంటాయి. ఇవి పాటించాల్సిందే” అని ఆమె అన్నారు. “కానీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి విషయంలోనూ ఒకే ధోరణి చూపుతోంది. అన్ని వ్యవస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలి, ఇతర స్వరాలకు స్థలం ఇవ్వకూడదు, ప్రజాస్వామ్య పరిపాట్లను చెరిపేయాలన్నట్లు చూస్తోంది. ఇలాంటి చర్యలు ప్రభుత్వంలోని అసురక్షిత భావానికే సూచిక” అంటూ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. “విదేశీ నాయకులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవడం సాధారణ సంప్రదాయం. దీనిని ఎందుకు మార్చాలి? ఏ అసురక్షిత భావం కోసం ఆ నిబంధనలను విస్మరించాలి” అని ఆమె ప్రశ్నించారు.పుతిన్ పర్యటన నేపథ్యంరష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ గురువారం సాయంత్రం దిల్లీకి చేరుకోనున్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన శిఖరాగ్ర భేటీ జరగనుంది. పుతిన్ పర్యటనలో ప్రధానంగా రక్షణ రంగ సహకారం, భారత్– రష్యా వాణిజ్యాన్ని ఇతర దేశ ఒత్తిడి నుంచి రక్షించే వ్యూహాలు, చిన్న పరిమాణ అణు రియాక్టర్లలో సహకార అవకాశాలు ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రష్యాతో భారత్ సంబంధాలు కొనసాగుతుండగా, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఏర్పడ్డ అంతర్జాతీయ పరిస్థితుల్లో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం వచ్చింది.

# భారత్‌లో పుతిన్ పర్యటన ప్రపంచంలో అత్యంత సంపన్నుడి నివాసంలో బస

**ఢిల్లీ :** భారత్–రష్యా దేశాల మధ్య మరింత మెరుగైన సంబంధాలు నెలకొల్పేందుకు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నారు. భారత్–రష్యా వార్షిక సదస్సు కోసం వస్తున్న పుతిన్. రెండు రోజుల పాటు ఉండనున్నారు. పుతిన్ రాక సందర్భంగా ఇప్పటికే రష్యా సెక్యూరిటీ భారత్ చేరుకోగా.. భారత్ కూడా ఎన్ఎస్‌జీని రంగంలోకి దించి.. 5 అంచెల పటిష్ఠ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసింది. మరోవైపు.. పుతిన్ భారత పర్యటనలో. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా పేరుగాంచిన హైదరాబాద్ చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌కు చెందిన హైదరాబాద్ హౌస్‌లో బస చేయనున్నారు. 1 అశోక్ రోడ్‌లో ఉన్న ఈ చారిత్రక భవనాన్ని.. ప్రస్తుతం ప్రధానమంత్రి స్టేట్ గెస్ట్ హౌస్‌గా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం పుతిన్ సహా ప్రపంచ నాయకులకు ఆతిథ్యం ఇస్తూ.. భారత్‌కు గర్వకారణంగా నిలుస్తోంది.ఒకప్పుడు నిజాం అపారమైన సంపదకు, బ్రిటిష్ పాలనలో ఆయన ‘హిస్ ఎగ్జాల్టెడ్ హైనెస్’ అనే ఉన్నత హోదాకు గుర్తుగా నిర్మించబడిన ఈ అద్భుత కట్టడం.. ప్రస్తుతం భారతదేశ విదేశాంగ సంబంధాలకు కీలక కేంద్రంగా మారింది. బ్రిటిష్ పాలకులు తమ రాజధానిని ఢిల్లీకి తరలించినప్పుడు. చివరి నిజాం రాజు అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తన కీర్తికి



తగిన స్థలాన్ని కోరుకున్నారు. వైస్రాయ్ హౌస్‌కు దగ్గరగా స్థలం దక్కనప్పటికీ.. కింగ్స్ వే (ప్రస్తుత రాజ్‌పథ్) చివరన.. ప్రిన్సెస్ పార్క్‌లో హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ వంటి ఐదు ప్రధాన సంస్థానాలకు స్థలాలను కేటాయించారు. అయితే.. నిజాం రాజు కోరిక మేరకు.. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ ఎడ్విన్ లూటియన్స్, వైస్రాయ్ హౌస్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఈ హైదరాబాద్ హౌస్ ప్యాలెస్‌ను రూపొం దించారు.1920ల్లోనే భారీ వ్యయంతో ఈ హైద రాబాద్ హౌస్‌ను నిర్మించారు. ప్రస్తుత విలువ ప్రకారం చూస్తే. ఆ నిర్మాణం ఖర్చు సుమారు రూ.170 కోట్లు. ఇక ఎడ్విన్ లూటియన్స్.. తన పాత డిజైన్ల ఆధారంగా సీతాకోకచిలుక ఆకా రంలో ఈ హైదరాబాద్ హౌస్‌ను నిర్మిం చారు. 8.2 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్యాలెస్.. 36 గదులు, ముఘల్ నమూనాలతో యూరోపియన్ శైలి కట్టడాలు, గంభీ రమైన మెట్ల మార్గాలు, మధ్యలో ఒక గోపురం కలిగి ఉంది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ యూనియన్‌లో విలీనమైన తర్వాత.. ఈ ప్యాలెస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది.1974లో భారత విదేశా ంగ మంత్రిత్వ శాఖ ఈ హైదరాబాద్ హౌస్‌ను స్వాధీనం చేసుకు ంది. ప్రధానమంత్రి స్టేట్ గెస్ట్ హౌస్‌గా మార్చింది. అంతర్జాతీయ ప్రముఖులు, ప్రపంచ నాయకులు ఇక్కడ ఉన్నత స్థాయి విందు లు, సమావేశాలు, జాయింట్ ప్రెస్‌మీట్‌లలో పాల్గొనేందుకు ఈ హైదరాబాద్ హౌస్‌ను ఉపయోగిస్తున్నారు. 1 అశోక్ రోడ్‌లో ఉన్న ఈ అద్భుత కట్టడం.. ఒకప్పుడు ప్రపంచ సంపన్నుడికి చెందిన ఈ విలాసవంతమైన భవనం కాగా.. నేడు శక్తివంతమైన నాయకుల మధ్య జరిగే చర్చలకు వేదికగా నిలుస్తోంది.

# పని ఒత్తిడి తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలి

**న్యూ ఢిల్లీ :**ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పలు రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారుల ఆత్మహత్య ఘటనలు జరగడంపై సుప్రీంకోర్టు స్పందించింది. పని ఒత్తిడితో ఇబ్బం దులు ఎదురైనప్పుడు అదనపు సిబ్బందిని నియామించుకోవాలని అన్ని రాష్ట్రాలను సూచించింది. ఎస్ఐఆర్‌ను గడువులోని పూర్తి చేయాలని ఈసీ బూత్ స్థాయి అధికారులపై ఒత్తిడి తెస్తోందన్న పిటిషన్‌పై సుప్రీం ఈ వ్యాఖ్యలు చేసింది. పని ఒత్తిడి కారణంగా బూత్ స్థాయి అధికారులు రాజీనామా చేయడంతో పాటు పలువ ురు ఆత్మహత్యలు చేసుకున్నారని పిటిషనర్ తరుపున న్యాయవాది కోర్టుకు వివరించారు. గడువులోగా పని



పూర్తి కాకపోతే ఎఫ్ఐ ఆర్ నమోదు చేస్తామని ఎన్నికల సంఘం బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘంతో కలిసి కొన్ని పనులు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అయితే వర్క్ లోడ్ కారణంగా అధికారులు ఇబ్బంది పడుతుంటే అదనపు సిబ్బ ందిని రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఉద్యోగికైనా ఎస్ఐఆర్ విధుల నుంచి మినహాయింపు కావా లని ఏదైనా కారణం చూపిస్తే వేరే ప్రత్యామ్నాయంగా నియమించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# జైషే మహిళా వింగ్‌లో పెరిగిన నియామకాల సంఖ్య

**పాకిస్థాన్ :** ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఓ ఉగ్రవాద గ్రూప్ ను తయారుచేస్తున్న విషయం తెలిసిందే. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. ‘జమాతుల్–ముమినాత్’ ( పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించినట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం.ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో



పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ‘జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానస్థిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు’ అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

# బీజాపూర్ ఎన్‌కౌంటర్ 20కి పెరిగిన మృతుల సంఖ్య



**ఛత్తీస్‌గఢ్, డిసెంబర్ 04:** బీజాపూర్ జిల్లాలో బుధవారం భారీ ఎన్‌కౌంటర్‌చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య 20కి పెరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో తొలుత ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేస్తున్న క్రమంలో మరికొన్ని మావోయిస్టుల మృతదేహాలు కనిపించినట్లు తెలుస్తోంది. మొత్తంగా మృతుల సంఖ్య 20కి చేరినట్లు సమాచారం. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. బుధవారం జరిగిన ఈ ఆపరేషన్ లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా భద్రతాబలగాలు పాల్గొన్నాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం ఉంది. ఇక్కడ జరిగిన ఎన్‌కౌంటర్లు జిల్లాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇటీవల మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్ల ప్రభావం ఈ ప్రాంతంలో ఇంకా తగ్గలేదు. ఇలాంటి సమయంలో మంగళవారం నుంచి మావోయిస్టు పార్టీకి చెందిన పీఎల్‌జీవో వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం బీజాపూర్ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఈ రెండు ఘటన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# అంతరాష్ట్ర బస్సులో పట్టుబడిన రూ.72 లక్షల నగదు

**కేరళ, డిసెంబర్ 03:**
కొట్టాయంలోఅంతరాష్ట్ర బస్సులో లెక్కల్లో చూపని సుమారు రూ.72 లక్షల నగదును ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ, కేరళ మధ్య నడిచే అంతరాష్ట్ర బస్సులో ఈ డబ్బును గుర్తించారు. వీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.



క్రిస్మస్, నూతన సంవత్సరం, కేరళలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సందర్భంగా మాదకద్రవ్యాల, నల్లధనం అక్రమ రవాణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. కొట్టాయంలోని కురవిలంగాడ్‌లో జరిగిన తనిఖీలలో, అధికారులు బస్సులోని ఒక బ్యాగ్‌లో దాచిన నగదు కట్టలను కనుగొన్నారు. మరింత అనుమానం రావడంతో ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా, వారి వద్ద మరింత నగదు ఉన్నట్లు గుర్తించారు.స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.72 లక్షలు( ఉందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు స్మగ్లర్లు అంతరాష్ట్ర బస్సులను ఎక్కువగా వినియోగిస్తుంటారు. చిన్న ప్రైవేట్ వాహనాల మాదిరిగా కాకుండా, బస్సులను తనిఖీల కోసం చాలా అరుదుగా ఆపివేస్తారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని చాలా అరుదుగా మాత్రమే బస్సులను తనిఖీ చేస్తుంటారు. ఈ అవకాశాన్ని కొన్ని ముఠాలు అక్రమాల కోసం వాడుకుంటున్నాయి

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మిస్తామన్న తృణమూల్ ఎమ్మెల్యేపై వేటు

**బెంగాల్:** బాబ్రీ మసీదుకు పునాది వేస్తామంటూ వివాదానికి తెరతీసిన తృణమూల్ నేత, భరత్‌పూర్ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్‌పై వేటు పడింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు టీఎమ్‌సీ ప్రకటించింది. బీజేపీ మద్దతుతో ఆయన మతసామరస్యం దెబ్బతినే వ్యాఖ్యలు చేశారని టీఎమ్‌సీ నేత, కోల్‌కతా మేయర్ ఫర్హాద్ హకీమ్ మండిపడ్డాడు. గతంలోనే



పార్టీ ఆయనను పలుమార్లు హెచ్చరించిందని గుర్తు చేశారు .‘ఇప్పటికే ఆయనకు మూడు సార్లు వార్నింగ్ ఇచ్చాము. కానీ ఆయన పద్ధతి మార్చుకోలేదు. అందుకే సస్పెండ్ చేశాము. ఆయనతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు’ అని ఫర్హాద్ హకీమ్ తేల్చి చెప్పారు.బాబ్రీ మసీదు నిర్మిస్తామన్న ఆయన కామెంట్స్ తెలిసి పార్టీ ఆశ్చర్యపోయిందని హకీమ్ తెలిపారు. ‘సడెన్‌గా బాబ్రీ మసీదు ప్రస్తావన ఎందుకు? మేము గతంలోనే ఆయనను హెచ్చరించాము. పార్టీ నిర్ణయం మేరకు ఆయనను సస్పెండ్ చేశాము’ అని అన్నారు.ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ శైలి గతంలో కూడా వివాదాలకు దారి తీసింది. పార్టీ వ్యవహారాల్లో కూడా ఆయన తీరు కాంట్రవర్సీటీకి కారణమైంది. ఇటీవల ఆయన మాట్లాడుతూ బెల్దంగాలో డిసెంబర్ 6న బాబ్రీ మసీదుకు పునాది రాయి వేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక పార్టీ నుంచి సస్పెండ్ కావడంపై కూడా కబీర్ స్పందించారు. త్వరలో టీఎమ్‌సీ సభ్యత్వానికి రాజీనామా చేసి కొత్త పార్టీ పెడతానని చెప్పుకొచ్చారు.

# సనాతన ధర్మం నిర్మూలన పేరుతో భయాందోళనలు

**చెన్నై:**సనాతన ధర్మాన్ని నిర్మూలిస్తామంటూ కొందరు సమాజంలోని ప్రజల మధ్య భయాందోళనలు రేకెత్తిస్తున్నారని గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారణాసిలో ‘తమిళ కాశీ సంగమం’ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ ఆధ్యాత్మిక సదస్సులో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ.. వచ్చి పవిత్ర గంగా జలాలను తీసుకెళ్ళారన్నారు. తమిళ ప్రజల హృదయాల్లో కాశీ చిరస్థాయిగా నిలిచిపోయిందని, దీనికి శివపెరుమాళ్ నిదర్శనమన్నారు.



కాలాలు మారేకొద్దీ సనాతన ధర్మాన్ని నిర్మూలిస్తామంటూ తమిళనాడు రాష్ట్రంలో కొందరు మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసి, ప్రజల మధ్య అనవసరమైన భయాందోళనలు రేకెత్తించడమే వారి ఉద్దేశమన్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భారతీయార్ కోసం ప్రత్యేక కుర్చీని కేంద్రం ఏర్పాటు చేసిందని, ఇలాంటి అనేక మంచి పనులు కేంద్రం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

# అటు ఫీల్డింగ్, ఇటు బ్యాటింగ్‌లోనూ ఫెయిల్



భారత క్రికెట్ వర్గాల్లో ఆశ్చర్యకరమైన ఎంపిక చర్య చర్చకు దారితీసింది. విజయ్ హజారే ట్రోఫీకి ఫిట్‌గా పరిగణించబడనప్పటికీ, ఒక ఆటగాడు దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు వన్డేలు ఆడాడు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కోరిక మేరకు అతన్ని జట్టులోకి తీసుకున్నట్లు వర్గాలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అతని ఆకస్మిక పదోన్నతి వెనుక ఉన్న ప్రమాణాలను చాలామంది ప్రశ్నించారు. చర్చలు తీవ్రతరం అవుతుండగా, గౌతమ్ గంభీర్ సాహసోపేతమైన నిర్ణయం కొనసాగుతున్న వన్డే సిరీస్‌లో చర్చనీయాంశంగా మారింది.

**గౌతమ్ గంభీర్ వివాదాస్పద ఎంపిక..**

ఊహించని ఎంపిక నిర్ణయం భారత క్రికెట్‌లో చర్చనీయాంశమైంది. విజయ్ హజారే ట్రోఫీలో ఆడటానికి కూడా అనర్హుడిగా భావించిన ఆటగాడు దక్షిణాఫ్రికాతో జరిగే రెండు వన్డేలు ఆడవలసి వచ్చింది. అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అతన్ని జట్టులోకి తీసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. ఈ సాహసోపేతమైన చర్యతో చాలా మంది ఆశ్చర్యపోయారు. ఈ నిర్ణయం ఎంపిక ప్రమాణాలు, మెరిట్, ఫామ్, సామర్థ్యం మధ్య సమతుల్యత గురించి ప్రశ్నలను లేవనెత్తింది. ఈ చర్చకు కేంద్రంగా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఉన్నారు. అతని ఇటీవలి వన్డే ప్రదర్శనలు చర్చకు మరింత ఆజ్యం పోశాయి.

**దక్షిణాఫ్రికా సిరీస్‌లో యశస్వి జైస్వాల్ విఫలం..**

ఈ హై ప్రొఫైల్ సిరీస్‌లో బాగా రాణిస్తాడని భావించిన యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో సాధారణ ప్రదర్శన కనబరిచాడు. మొదటి వన్డేలో అతను కేవలం 18 పరుగులు మాత్రమే చేశాడు. రెండవ వన్డేలో అతను కొంచెం కానీ, 22 పరుగులు చేసిన తర్వాత కూడా త్వరగానే ఔటయ్యాడు. అతని చిన్న వన్డే కెరీర్‌లో మూడు ఇన్నింగ్స్‌లలో కేవలం 55 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, అతని గణాంకాలు స్థిరమైన అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆడటానికి అతని సంసిద్ధతను ప్రశ్నిస్తున్న విమర్శకుల నోరు మూయించడంలో విఫలమయ్యాయి. అలాగే ఫీల్డింగ్‌లోనూ పదే పదే తప్పులు చేస్తున్నాడు. నిన్న జిరగిన వన్డేలోనూ ఓ క్యాచ్ మిస్ చేశాడు. దీంతో టీమిండియా ఫలితం మారిపోయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లో అతని అత్యధిక వన్డే స్కోరు (22) వచ్చింది. ఇది అతను ఇంకా తన లయను కనుగొనలేదని లేదా ప్రత్యర్థి ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలమైన పరిస్థితులకు అనుగుణంగా మారలేదని సూచిస్తుంది. ఈ ఇబ్బందులు ఉన్నప్పటికీ, అతని దూకుడు శైలి, దీర్ఘకాలిక సామర్థ్యం జట్టు యాజమాన్యాన్ని ఆకర్షిస్తూనే ఉన్నాయి. అయితే, దేశీయ ప్రదర్శన ప్రధాన ప్రమాణంగా ఉండాలని నిపుణులు వాదిస్తున్నారు. విజయ్ హజారే పర్యటనకు సరిపోని ఈ ఆటగాడిని.. వన్డే జట్టులో ఎంచుకోవడం తప్పని తెలుస్తోంది. విమర్శలు వచ్చినప్పటికీ గౌతమ్ గంభీర్ జైస్వాల్‌కు ఎందుకు మద్దతు ఇచ్చాడు? కోచ్ గౌతమ్ గంభీర్ కష్ట సమయాల్లో యువ ప్రతిభకు మద్దతు ఇవ్వడంలో అచంచలమైన నమ్మకానికి పేరుగాంచాడు. ఈ కేసు కూడా దీనికి భిన్నంగా లేదు. భారత టాప్ ఆర్డర్‌కు జైస్వాల్‌ను దీర్ఘకాలిక పెట్టుబడిగా ఆయన భావిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. సమయం, విశ్వాసంతో వైట్-బాల్ క్రికెట్‌ను ఆధిపత్యం చేయగల ఆటగాడు. స్వల్పకాలిక ఫలితాలు నిరాశపరిచినప్పటికీ, దక్షిణాఫ్రికా వంటి బలమైన గౌతమ్ గంభీర్ అభ్యర్థనను నడిపించినట్లు సమాచారం. మరోవైపు, ప్రస్తుత ప్రదర్శన ఆధారంగా అవకాశాలు ఇవ్వాలని విమర్శకులు వాదిస్తున్నారు. అయితే ఈ నిర్ణయాన్ని సమర్థించే వారు గౌతమ్ గంభీర్ పట్ల ఈ విధానం ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత ఉద్భవించిన అనేక మంది ఆధునిక తారలకు ఒకప్పుడు ఇచ్చిన మద్దతును గుర్తుకు తెస్తుందని నమ్ముతారు. కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ ఈ వన్డే సిరీస్‌లో అత్యంత చర్చనీయాంశంగా మారిందని, జైస్వాల్ చివరకు కోచ్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాడా అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోందని ఎవరూ కాదనలేరు.

# టీమిండియా ఓటమికి ఆ నలుగురే విలన్‌లు



వన్డే మ్యాచ్‌లో ఒక జట్టు 358 పరుగులు చేస్తే, ఆ జట్టు విజయం ఖాయమని భావిస్తారు. కానీ నిన్న జరిగిన రెండో వన్డేలో ఇది సాధ్యం కాలేదు. రాయ్‌పూర్ వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 358 పరుగులు చేసింది, అయినప్పటికీ ఆ జట్టు మ్యాచ్‌ను కోల్పోయింది. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లు అద్భుతంగా రాణించి భారత్‌పై తొలిసారిగా ఇంత పెద్ద లక్ష్యాన్ని సాధించారు. దీనితో పాటు భారత జట్టు పేలవంగా ఆడటం కూడా ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురి చేసింది. టీం ఇండియా ఓటమికి 5 కారణాలు ఏంటో ఇప్పుడు చూసేద్దాం.

**టాస్ అండ్ డ్యూ**

రాయ్‌పూర్ వన్డేలో టీం ఇండియా ఓటమికి అతిపెద్ద కారణాలు టాస్, మంచు. రాయ్‌పూర్ వాతావరణం కారణంగా దక్షిణాఫ్రికా టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. రాయ్‌పూర్‌లో సాయంత్రం వేళల్లో భారీగా మంచు కురుస్తుంది. దీని వల్ల ఛేజింగ్ సులభతరం అవుతుంది. ఇదే దక్షిణాఫ్రికాకు ప్రయోజనం చేకూర్చింది. తద్వారా దక్షిణాఫ్రికా 359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

**డెత్ ఓవర్లలో నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం**

టీం ఇండియా 358 పరుగులు చేసింది కానీ చివరి 10 ఓవర్లలో చాలా నెమ్మదిగా బ్యాటింగ్ చేసింది. చివరి 60 బంతుల్లో భారత జట్టు కేవలం 74 పరుగులు మాత్రమే జోడించిందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. జడేజా, రాహుల్ భాగస్వామ్యం త్వరగా పరుగులు చేయడంలో విఫలమైంది. లేకుంటే జట్టు స్కోరు 375 దాటేది.

**ప్రసిద్ధ్ కృష్ణ పేలవమైన బౌలింగ్**

దక్షిణాఫ్రికా విజయంలో ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో అతను రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ తన ఎనిమిది ఓవర్లలో 79 పరుగులు ఇచ్చాడు. కుల్దీప్ యాదవ్ కూడా తన 10 ఓవర్లలో 78 పరుగులు ఇచ్చాడు.


**యశస్వి జైస్వాల్**

భారత ఓటమికి యశస్వి జైస్వాల్ ఒక ప్రధాన కారణం. అతను బ్యాటింగ్‌లో విఫలమవడమే కాకుండా, అతని పేలవమైన ఫీల్డింగ్ కూడా జట్టుకు భారీ నష్టం కలిగించింది. నిజానికి, ఆ సమయంలో 53 పరుగుల వద్ద ఉన్న మార్క్రామ్ ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను యశస్వి జైస్వాల్ వదిలివేశాడు. అతనికి లైఫ్ ఇచ్చిన తర్వాత, అతడు సెంచరీ సాధించాడు. మార్క్రామ్ మొత్తంగా 110 పరుగులు చేశాడు.

**పేలవమైన గ్రౌండ్ ఫీల్డింగ్**

భారత జట్టు మైదానంలో కూడా పేలవమైన ఫీల్డింగ్‌ను ప్రదర్శించింది. అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్ళు అనేక మిస్‌ఫీల్డ్‌లు చేశారు. టీమ్ ఇండియా కూడా మూడు లేదా నాలుగు సందర్భాలలో ఓవర్‌త్రోల ద్వారా పరుగులు ఇచ్చింది. ఫలితంగా రాయ్‌పూర్‌లో ఓటమి పాలైంది.

# వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ టీమిండియా జెర్సీని ఆవిష్కరించిన రోహిత్



వచ్చే ఏడాది జరుగనున్న టీ20 ప్రపంచకప్ సందర్భంగా బీసీసీఐ బుధవారం కొత్త జెర్సీని విడుదల చేసింది. దక్షిణాఫ్రికా-భారత్ మధ్య రాయ్‌పూర్ వేదికగా జరుగుతున్న వన్డే మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్, ఐసీసీ టీ20 ప్రపంచకప్ ప్రచారకర్త రోహిత్ శర్మ టీమిండియా కొత్త జెర్సీని ఆవిష్కరించారు. టీమిండియా రైజింగ్ స్టార్ తిలక్ వర్మ, బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, సంయుక్త కార్యదర్శి ప్రభతేజ్ సింగ్ భాటియా, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పాల్గొన్నారు. రాయ్‌పూర్‌కు చెందిన దాదాపు వంద మందికిపైగా విద్యార్థులను ఆహ్వానించారు. ఐసీసీ మెగా ఈవెంట్ కోసం సిద్ధం చేసిన భారత జెర్సీ లైఫ్ సైజ్ మోడల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ప్రపంచకప్ ఆడబోయే..'ఇది చాలా సుదీర్ఘ ప్రయాణం. 2007లో తొలి ప్రపంచకప్ గెలిచాం. మళ్లీ కప్‌ను సాధించేందుకు 15 సంవత్సరాలకుపైగా నిరీక్షించాల్సి వచ్చింది. ఇది చాలా ఒడిదుడుకులతో కూడిన సుదీర్ఘ ప్రయాణం. కానీ, మళ్లీ ట్రోఫీ అందుకోవడం చాలా గొప్పగా అనిపించింది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ జరుగుతున్నందున ఇది ఉత్తేజకరమైన టోర్నీ అవుతుంది. భారత జట్టుకు ఎల్లప్పుడు నా శుభాకాంక్షలు ఉంటాయి. ప్రతి ఒక్కరూ వారికి మద్దతు ఇస్తారు. జట్టు కప్‌ను గెలిచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తుందని అనుకుంటున్నాను' రోహిత్ చెప్పాడు. ఈ జెర్సీలో భారత్ జెండాలో మూడు రంగులు ఉన్నాయి. ఎక్కువగా ముదురు నీలం రంగులో ఉండగా.. ఇరు వైపులా ఆరెంజ్ రంగులో స్ట్రిప్స్ ఉంటుంది. కాలర్ దగ్గరలో తెలుపు రంగు ఉంది. జెర్సీ మధ్యలో టీమిండియా స్పాన్సర్ అపోలో టైర్స్, ఇండియా పేరు కనిపించేలా బీసీసీఐ జెర్సీని తీర్చిదిద్దింది. జెర్సీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచకప్ 2026 పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ గత నెలలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 7న తొలి మ్యాచ్ జరుగనున్నది. ఈ సారి 20 జట్లు వరల్డ్ కప్‌లో తలపడబోతున్నాయి. ముంబయి వాంఖడే స్టేడియంలో అమెరికాతో జరిగే మ్యాచ్‌తో తన ప్రచారాన్ని మొదలుపెడుతుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 8న ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతుంది. అయితే, పాకిస్తాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే శ్రీలంకలోని కొలంబో స్టేడియంలో ఫైనల్ నిర్వహిస్తారు. ఇక 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూప్‌లో ఐదు జట్లు ఉంటాయి. ప్రతి జట్టు లీగ్ దశలో ఒకోసారి ఆడుతాయి. భారత్‌లో ముంబయి, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్ ప్రపంచకప్‌కి ఆతిథ్యం ఇవ్వనుండగా.. శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలేలో మ్యాచులు జరుగనున్నాయి.

# కేంద్రం మరో సంచలన నిర్ణయం 87 లోన్ యాప్స్ బ్యాన్





లోన్ యాప్స్‌పై కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్రమాలకు పాల్పడుతున్న 87 లోన్ యాప్స్ ఇండియాలో బంద్ అయ్యాయి. ఈ మేరకు వాటిని కేంద్రం బ్యాన్ చేసింది. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రకటించారు. బలవంతపు వసూళ్లకు ఈ యాప్స్ పాల్పడుతున్నట్లు గుర్తించి బ్యాన్ చేశారు. కరోనా తర్వాత సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. లక్షల మంది ఉద్యోగులు కోల్పోవడం, ఉపాధి తగ్గిపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుంది. ఇందుకోసం అప్పులు చేయాల్సి వస్తోంది. బయట అప్పులు దొరకడం కష్టం కావడంతో సామాన్యులు ఆన్‌లైన్ లోన్ యాప్స్‌ను ఆశ్రయిస్తున్నారు. వీటిల్లో అధిక వడ్డీ, సర్వీస్ ఛార్జీల రూపంలో వేలకు వేలు వసూలు చేస్తున్నా దిక్కుతోచని పరిస్థితుల్లో డబ్బులు తీసుకుంటున్నారు. ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా సెకన్లలోనే డబ్బులు అకౌంట్లో పడుతుండటంతో లోన్ యాప్స్‌కు ఆదరణ పెరుగుతోంది. కానీ తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో రుణదాతలను లోన్ యాప్స్ నిర్వహాకులు బ్లాక్‌మెయిల్ చేయడం, వేధించడం లాంటివి చేస్తున్నారు. వీరి బాధ తట్టులేక ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు కూడా ఉన్నారు. ఈ క్రమంలో లోన్ యాప్స్ ఆగడాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 87 అక్రమ లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. డేటా దుర్వినియోగంతో పాటు మోసం, వేధింపులకు పాల్పడుతున్నారనే కారణంతో వాటిపై నిషేధం విధించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని 2000లోని 69 సెక్షన్ల ఆధారంగా బ్యాన్ విధించినట్లు తెలిపింది. ఈ విషయాన్ని కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లోకసభలో అధికారికంగా ప్రకటించారు. బ్యాన్ చేసిన వాటిల్లో ఆర్‌బీఐ అనుమతితో నడుస్తున్న యాప్‌లు కూడా ఉన్నాయి. బలవంతంగా రుణదాతల నుంచి వసూలు చేయండం, దోపిడీకి పాల్పడటంతో ప్రజల ఆందోళనలను తొగించేందుకు అక్రమ కార్యకలాపాలకు పాల్పడే యాప్‌లను తొలగించారు. నిరంతరం లోన్ యాప్‌లపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మల్హోత్రా తెలిపారు. లోన్ యాప్స్‌పై కంపెనీల చట్టం 2013 ప్రకారం విచారణ, ఖాతాల తనిఖీ, వివరణాత్మక దర్యాప్తులతో సహా చర్యలు క్రమం తప్పకుండా తీసుకుంటామని వివరించారు. కంపెనీల చట్టం, 2013 కింద ఏదైనా ఉల్లంఘుంచినట్లు నిరూపితమైతే చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని నొక్కి చెప్పారు.

# భారత్ రారాజుగా మారనున్న సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా




టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మారుతున్న యుగంలో సెమీకండక్టర్లు కీలక పాత్ర పోషించాయి. స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల నుండి క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వరకు ప్రతి ఆధునిక సాంకేతికత ఈ చిప్‌లపై ఆధారపడి ఉంటుంది. అందుకే సెమీకండక్టర్ల తయారీని భారత్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కాబట్టి మీరు గ్లోబల్ చిప్‌మేకర్లు, పరికరాల తయారీదారులు, ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో పాల్గొన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి అవకాశాలను అందించే మ్యూచువల్ ఫండ్‌ల కోసం చూస్తున్నట్లయితే ఈ మూడు ఫండ్స్‌పై ఓ లుక్కేయండి. కెనరా రాబ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ఈక్విటీమాస్టర్ నివేదిక ప్రకారం.. 2005లో ప్రారంభించబడిన ఈ థీమాటిక్ ఫండ్, భారతదేశ మౌలిక సదుపాయాల సూపర్-సైకిల్‌ను సంగ్రహించడానికి ఒక వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. రోడ్లు, రైల్వేలు, విద్యుత్, లాజిస్టిక్స్, డిజిటల్ మౌలిక సదుపాయాలు, తయారీలో వేగంగా పెరుగుతున్న పెట్టుబడుల మధ్య, ఫండ్ స్థిరంగా బలమైన పనితీరును కనబరుస్తోంది. ఫండ్ అతిపెద్ద బలం దాని దిగువ నుండి పైకి స్టాక్-పికింగ్ విధానం, ఇది అస్థిర సమయాల్లో కూడా స్థిరత్వాన్ని అందించింది. దాని 5 సంవత్సరాల రోలింగ్ %జూా+=% 32.27 శాతం దాని వ్యూహం బలాన్ని ప్రదర్శిస్తుంది. 2025 నవంబర్ 1 నాటికి దాని కీలక కేటాయింపులలో మూలధన వస్తువులు (23.84 శాతం), విద్యుత్ (11.32 శాతం), మౌలిక సదుపాయాలు (10.7 శాతం) ఉన్నాయి. టాప్ హోల్డింగ్‌లలో అండ్ (9.81 శాతం), % (4.41 శాతం), (4.42 శాతం) ఉన్నాయి. నూదీజ% మౌలిక సదుపాయాల నిది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ దాని నేపథ్య విభాగంలో స్థిరంగా బలమైన స్థానాన్ని నిలుపుకుంది. ఈ ఫండ్ భారతదేశంలో రవాణా, యుటిలిటీలు, పారిశ్రామిక తయారీ, విద్యుత్ అప్‌గ్రేడ్‌లోని ధోరణులకు ప్రత్యక్ష బహిర్గతం అందిస్తుంది. దాని సమతుల్య పోర్ట్‌ఫోలియో పెద్ద, మిడ్-క్యాప్ ఇంజనీరింగ్, మౌలిక సదుపాయాల కంపెనీలలో బాగానే ఉంది. ఫండ్ 5 సంవత్సరాల రోలింగ్ 29.75. నవంబర్ 1 నాటికి దాని ప్రధాన కేటాయింపులు మూలధన వస్తువులు (32.23 శాతం), మౌలిక సదుపాయాలు (12.53 శాతం), టెలికాం (9.24 శాతం). టాప్ హోల్డింగ్‌లలో భారతీ ఎయిర్‌టెల్ (9.23 శాతం), (8.33 శాతం), భారత్ ఎలక్ట్రానిక్స్ (8.29 శాతం) ఉన్నాయి. మోతీలాల్ ఓస్వాల్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్2014లో ప్రారంభించబడిన ఈ ఫండ్, ఫ్లెక్సీ-క్యాప్ కేటగిరీలో దాని అధిక-నమ్మక పోర్ట్‌ఫోలియోకు గుర్తింపు పొందింది. ఈ ఫండ్ బాటమ్-అప్ విధానాన్ని ఉపయోగిస్తుంది. దీర్ఘకాలిక సమ్మేళనంతో వ్యాపారాలపై దృష్టి పెడుతుంది. ఫండ్ 5-సంవత్సరాల రోలింగ్ %జూా+=% 20.74. నవంబర్ 1 నాటికి దాని రంగ కేటాయింపులలో %×ు% (18.57 శాతం), రిటైల్ (16.25 శాతం), మూలధన వస్తువులు (11.2 శాతం) ఉన్నాయి. కీలక హోల్డింగ్‌లలో పెర్సిస్టెంట్ సిస్టమ్స్ (10.05 శాతం), ఎటర్నల్ (8.87 శాతం), డిక్సన్ టెక్నాలజీస్ (8.65 శాతం) ఉన్నాయి.

# మీ డబ్బు ప్రభుత్వ బ్యాంకులో కంటే ప్రైవేట్ బ్యాంకులోనే సేఫ్‌గా ఉంటుందా




చాలా మంది తమ కష్టార్జితాన్ని బ్యాంకుల్లో జమ చేసుకుంటారు. బ్యాంక్‌లో ఉంటే సేఫ్‌గా ఉంటుందని భావిస్తారు. అయితే ఇండియాలో ఉన్న బ్యాంకులన్నింటిలో ఏ బ్యాంక్ ఎక్కువ సేఫ్ అనే విషయాన్ని తాజాగా ఆర్బీఐ వెల్లడించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్, బ్యాంక్, ఈ మూడు బ్యాంకులు భారత ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఈ మూడు బ్యాంకులను దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా పేర్కొంది. బ్యాంకింగ్ పరిభాషలో వాటిని దేశీయ వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకులు () అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే అవి చాలా పెద్దవి, విఫలం అవ్వడానికి అవకాశం లేదని అర్థం. ప్రజలు తరచుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ బ్యాంకుల కంటే సురక్షితమైనవని భావిస్తారు. కానీ నుండి వచ్చిన ఈ జాబితా ఈ అపోహను తొలగిస్తుంది. ఈ జాబితాలో ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు , రెండు ప్రైవేట్ బ్యాంకులు ఉన్నాయి. వాటి స్థితి అంటే అవి సాధారణ బ్యాంకుల కంటే కఠినమైన పర్యవేక్షణకు లోబడి ఉంటాయి. ఈ బ్యాంకుల కార్యకలాపాలు చాలా విస్తృతంగా ఉన్నాయి. దేశ కి వాటి సహకారం చాలా ముఖ్యమైనది, స్వల్పంగా అంతరాయం కూడా స్టాక్ మార్కెట్ నుండి సామాన్యుల జేబుకు ప్రతికూల పరిణామాలను కలిగిస్తుంది. అందుకే భవిష్యత్తులో ఈ బ్యాంకులు ఎప్పుడైనా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటే, ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి మద్దతు ఇస్తుందని , భారత ప్రభుత్వం నిర్ధారించాయి. అందుకే వీటిలో డబ్బు ఉంటే అది పూర్తిగా సురక్షితం. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి 2014లో ఈ భద్రతా వలయం లేదా అనే భావనను ప్రవేశ పెట్టింది. తదనంతరం బ్యాంకులు వాటి సామర్థ్యం, పనితీరు ఆధారంగా దశలవారీగా లో చేర్చబడ్డాయి. 2015: దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు, ఈ జాబితాలో మొదటగా చేర్చారు. 2016: ప్రవేట్ రంగ దిగ్గజం బ్యాంక్‌ను ఈ ఎలైట్ క్లబ్‌లో చేర్చారు. 2017: బ్యాంకుకు దేశంలోని వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకు హోదా కూడా ఇచ్చారు. అప్పటి నుండి నేటి వరకు, ఈ మూడు బ్యాంకులు ఈ జాబితాలో స్థిరంగా

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం,
డిసెంబర్ 05, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఫిబ్రవరిలో విజయ్ దేవరకొండతో పెళ్లి



ఇప్పుడు వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్న పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్నా. తెలుగు, హిందీలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆమె.. మరోవైపు పెళ్లి వార్తలతో నిత్యం వార్లలో నిలుస్తుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం జరిగిందంటూ ప్రచారం నడిచింది. కానీ ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాలేదు. ఇప్పుడు తన పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై రష్మిక రియాక్ట్ అయ్యింది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పుడు తెలుగు, హిందీలో బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది. గత కొంతకాలంగా ఆమె నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో విజయం సాధించాయో చెప్పక్కర్లేదు. ఇటీవలే ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. మరోవైపు రష్మిక ప్రేమ, పెళ్లి గురించి అనేక వార్తలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం జరిగినట్లు ప్రచారం జరిగినప్పటికీ ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఇక ఇప్పుడు వీరిద్దరి వివాహం ఫిబ్రవరిలో జరగనున్నట్లు టాక్ నడుస్తుంది. తాజాగా ఈ రూమర్స్ పై రష్మిక స్పందించింది. ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక తన పెళ్లి గురించి ప్రస్తావించింది. ఈ రష్మిక మాట్లాడుతూ.. "నేను వివాహాన్ని ధృవీకరించడానికి లేదా తిరస్కరించడానికి ఇష్టపడను. దాని గురించి ఎప్పుడు మాట్లాడాలో అప్పుడే మాట్లాడతాను. సమయం వచ్చినప్పుడే ఆ విషయాలపై స్పందిస్తాను. అప్పటివరకు నేనేం చెప్పను" అని తెలిపింది. దీంతో వీరిద్దరి పెళ్లి వార్తలపై ఎలాంటి స్పష్టత రాలేదు. మరోవైపు వీరిద్దరి పెళ్లి పనులు టాక్ నడుస్తోంది.ఈ ఏడాది అక్టోబర్ నెలలో వీరి నిశ్చితార్థ వేడుక జరిగినట్లు టాక్. ఈ వేడుకకు రెండు కుటుంబాలు, అతికొద్ది మంది బంధువులు మాత్రమే హాజరయ్యారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఫిబ్రవరి 2026లో వారు వివాహం చేసుకుంటారని ప్రచారం నడుస్తుంది. వీరిద్దరు కలిసి గీత గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి చిత్రాల్లో

# కొత్త లుక్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్



సెలబ్రిటీలు, ముఖ్యంగా హీరోలు స్టైలిష్ లుక్‌లో కనిపించేందుకు లక్షలు, కోట్ల విలువైన యాక్సెసరీలు వాడతారు. బట్టల నుంచి హెయిర్ స్టైల్ వరకు అన్నింటిపైనా శ్రద్ధ పెడతారు. వాటిలో ముఖ్యమైనవి ఔట్?ఫిట్?లు, షూలు, వాచీలు. ఎన్ని బట్టలు యాక్సెసరీస్ వేసుకున్నా.. హెయిర్ స్టైల్ క్లాస్, మాస్ లుక్ డిసైడ్ చేస్తుంది. సినిమాల్లో కనిపించే లుక్ కోసం నేడు హీరోలు రకరకాల హెయిర్ స్టైల్స్ ట్రై చేస్తున్నారు.సినిమా సినిమాకూ కొత్త హెయిర్ స్టైల్‌తో అభిమానులను అలరించేస్తుంటారు స్టార్ హీరోలు. వారిలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమాలోనూ కొత్త హెయిర్ స్టైల్‌తో కనిపించడానికి ప్రయత్నిస్తారు. పుష్ప సిరీస్ సినిమాలతో పాన్ ఇండియా ప్రేక్షకులను అలరించిన బన్నీ.. ఇప్పుడు అట్లీ సినిమాతో మరోసారి విభిన్నమైన కథతో సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం కొత్త హెయిర్ స్టైల్ ట్రై చేస్తున్నారని సమాచారం. అందుకు తగినట్టుగానే ఇటీవల ఆయన ఎయిర్‌పోర్ట్‌లో కొత్త హెయిర్‌స్టైల్ అండ్ కలర్‌తో కనిపించారు.ప్రస్తుతం అందరి దృష్టి ఆయన హెయిర్ స్టైల్ అండ్ కలర్ మీద పడింది. తాజాగా ఆయన పెట్టుకున్న వాచ్ గురించి చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఐకాన్? స్టార్? అల్లు అర్జున్? ధరించిన వాచీ ధర చూసి అందరూ షాకయ్యారు. ఇంతకీ ఆ వాచీ ధర ఎంత? ఎందుకు అభిమానులు షాకవుతున్నారనే విషయాలు వైరల్ అయ్యాయి.స్పెషల్ ఏంటిఇండియన్ సినీఇండస్ట్రీలోని స్టైల్ ఐకాన్?లలో ఒకరు అల్లు అర్జున్. బన్నీ ఫ్యాషన్ సెన్స్ చూస్తే ఎవరైనా ఆకర్షితులవుతారు. కానీ, ఇటీవల బన్నీ చేసిన ఒక చిన్న పని మాత్రం ప్రపంచవ్యాప్తంగా మిలియనేయర్లను కూడా తమ స్టైల్‌ను ప్రశ్నించుకునేలా చేస్తోంది. అదేంటంటే%?% ఇటీవల అల్లు అర్జున్ చేతికి మెరిసిన వాచ్ ధర కేవలం రూ.5,295 మాత్రమే! ఈ బడ్జెట్లో వాచ్ ఎంచుకోవడం బన్నీ హంబుల్‌నెస్, సింప్లిసిటీని తెలియజేస్తోంది.అల్లు అర్జున్‌కు గ్లోబల్ లగ్జరీ బ్రాండ్‌లు అందుబాటులో ఉన్నాయి. 'పుష్ప' సక్సెస్ తర్వాత బన్నీ పాన్? ఇండియా స్టార్?గా మారిపోయాడు. వరుస పాన్? ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నాడు. అయితే లగ్జరీనే కాదు సింపుల్, బ్యూటిఫుల్‌గా మేడ్ వాచ్ కూడా మన టేస్ట్, వాల్యూస్, కాన్ఫిడెన్స్‌ను చెప్పగలదనే విషయాన్ని చెప్పేందుకు బన్నీ ఈ వాచీని ఎంచుకున్నాడు. ట్రూ స్టైల్ అంటే మీరు కొనగలిగినది కాదు, మీరు ఎంచుకున్నది' అనే విషయాన్ని బన్నీ మరోసారి ప్రూవ్? చేశాడని సంబరపడిపోతున్నారు అభిమానులు!

# క్యాస్టింగ్ కౌచ్ వేధింపులు



సినీరంగంలో క్యాస్టింగ్ కౌచ్ వేధింపులకు ఇప్పటికే చాలా మంది బయటపెట్టారు. తాజాగా మరో హీరోయిన్ సైతం తనకు ఎదురైన పరిస్థితులను వెల్లడించారు. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కొన్నాళ్లకే అంటే తాను 17 ఏళ్లకే సినిమాలను వదిలేసి వెళ్లిపోవాలనుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి క్యాస్టింగ్ కౌచ్ వేధింపులు.. 17 ఏళ్లకే ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోవాలనుకున్నా.. హీరోయిన్.తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మంచి పాపులారిటీని సంపాదించుకుంది హీరోయిన్ మదాలస శర్మ. అల్లరి నరేష్ హీరోగా నటించిన ఫిట్టింగ్ మాస్టర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం ఆమె ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. కొన్నాళ్ల క్రితం ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాలను గుర్తుచేసుకున్నారు. కొన్నేళ్ళ తర్వాత సౌత్ ఇండస్ట్రీని ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో వివరించారు."కెరీర్ ప్రారంభంలో నాకు కొన్ని చేదు అనుభవాలు ఎదురయ్యాయి. నేను ఆ దారిలో ముందుకు వెళ్లలేనని నాకు అనిపించింది. క్యాస్టింగ్ కౌచ్ వంటివి అన్ని చోట్లా ఉంటాయి. 17 ఏళ్ల వయసులో ఓ సంభాషణ నన్ను చాలా ఇబ్బంది పెట్టింది. అలా అనిపించగానే అక్కడి నుంచి బయటకు వచ్చేసి ముంబై తిరిగి వెళ్లిపోవాలని అనుకున్నాను" అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.మదాలస శర్మ.. తెలుగులో వరుస సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. 2009లో ఫిట్టింగ్ మాస్టర్ తర్వాత శౌర్య, ఆలస్యం అమృతం, మేము వయసుకు వచ్చాం, రామ్ లీల వంటి చిత్రాల్లో నటించారు. 2018లో మిథున్ చక్రవర్తి కుమారుడు మాహా అక్షయ్ చక్రవర్తిని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు ఆమె ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు.

# కుర్ర హీరోయిన్స్ కుళ్లుకునే అందంకుర్ర హీరోయిన్స్ కుళ్లుకునే అందం



స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవడం కామన్. హీరోయిన్స్ కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాలో రకరకాల ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటారు. సినిమాల్లో బిజీ కాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ సందడి చేస్తూ ఉంటారు.స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవడం కామన్. హీరోయిన్స్ కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాలో రకరకాల ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటారు. సినిమాల్లో బిజీ కాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ సందడి చేస్తూ ఉంటారు.స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవడం కామన్. హీరోయిన్స్ కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాలో రకరకాల ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటారు. సినిమాల్లో బిజీ కాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ సందడి చేస్తూ ఉంటారు.ఒకప్పుడు వరుస సినిమాలతో గ్యాప్ లేకుండా బిజీగా గడిపిన చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఇప్పుడు సినిమాలకు బాగా గ్యాప్ ఇస్తున్నారు. యంగ్ హీరోయిన్స్ రంగంలోకి దిగడంతో చాలా మంది సీనియర్ భామలు కనుమరుగయ్యారు. కొంతమంది అడపాదడపా సినిమాలు చేస్తున్నారు మరికొంతమంది మాత్రం సెకండ్ హీరోయిన్స్ గా లేదా ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే హీరోయిన్స్ గా కనిపిస్తున్నారు. ఒకప్పుడు వరుస సినిమాలతో గ్యాప్ లేకుండా బిజీగా గడిపిన చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఇప్పుడు సినిమాలకు బాగా గ్యాప్ ఇస్తున్నారు. యంగ్ హీరోయిన్స్ రంగంలోకి దిగడంతో చాలా మంది సీనియర్ భామలు కనుమరుగయ్యారు. కొంతమంది అడపాదడపా సినిమాలు చేస్తున్నారు మరికొంతమంది మాత్రం సెకండ్ హీరోయిన్స్ గా లేదా ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే హీరోయిన్స్ గా కనిపిస్తున్నారు. పైన కనిపిస్తున్న భామ కూడా అదే క్యాటగిరికి చెందింది. ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసింది ఆ అమ్మడు. ఈ అమ్మడు అందానికి అందరూ ఫిదా అయ్యారు. ఇంతకూ పై ఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది.పైన కనిపిస్తున్న భామ కూడా అదే క్యాటగిరికి చెందింది. ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసింది ఆ అమ్మడు. ఈ అమ్మడు అందానికి అందరూ ఫిదా అయ్యారు. ఇంతకూ పై ఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో ౦. ఈ చిన్నది టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించింది. స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది.

# మద్రాస్ నా జన్మభూమి, తెలంగాణ నా కర్మభూమి, ఆంధ్రప్రదేశ్ నా ఆత్మభూమి




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2%ణ, 3ణ% రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ చెన్నై లో ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రెస్ మీట్ లో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి మాట్లాడుతూ.. అందరికీ ధన్యవాదాలు. నేను ఇక్కడ పుట్టడం వల్ల చెన్నై నా ఇల్లులా అనిపిస్తుంది. మద్రాస్ నా జన్మభూమి, తెలంగాణ నా కర్మభూమి, ఆంధ్ర నా ఆత్మభూమి. ఈ చిత్రాన్ని వివిధ దేశాలలో 130 రోజుల్లోనే అద్భుతంగా చిత్రీకరించాం. దేవుని దయ లేకుండా ఇది సాధ్యం కాదు. ధర్మం కోసం జీవించాలి సత్యం కోసం పోరాడాలి, అన్యాయం ముందు తలవంచకూడదు అని మన సనాతన హైందవ ధర్మం చెప్పింది. ఈ సినిమాలో సనాతన ధర్మం పరాక్రమం చూస్తారు. భవిష్యత్ తరాలు ఈ సినిమా ద్వారా సనాతన ధర్మం గురించి నేర్చుకుంటారు. ఇది ప్రేక్షకులకు శాంతిని తెస్తుంది. ఈ సినిమా ఒక ఎన్సైక్లోపీడియా. మా నాన్న గారు నా గురువు, దైవం ఆయన పురాణాలు, సామాజిక, ఫాంటసీ వంటి విభిన్నమైన చిత్రాలను చేశారు. నేను ఆయన బాటలోనే నడుస్తున్నాను.కరోనాలో అందరూ భయపడుతున్న సమయంలో మొట్టమొదటి భారతీయ చిత్రంగా ఆ సమయంలో అఖండ చిత్రాన్ని విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఆ తర్వాత మిగతా సినిమాలన్నీ రిలీజ్ అయ్యాయి. బోయపాటి, మాది హిట్ కాంబినేషన్. సింహ లెజెండ్ అఖండ సినిమాలన్నీ విజయవంతమయ్యాయి. ఈ సినిమా కూడా ఘన విజయాన్ని సాధిస్తుంది. ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తవడం, ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండటం నా తల్లితండ్రులు, అభిమానులు ఆశీస్సులని భావిస్తున్నాను. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ వరుసగా హిట్లు కొట్టాం. 'అఖండ 2' ఆ జాబితాలో చేరుతుంది. డిసెంబర్ 5 ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఇది అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా.

# అదరగొట్టిన సుమన్ శెట్టి

బిగ్‌బాస్ సీజన్ 9.. ఫస్ట్ ఫైనలిస్ట్ అయ్యేందుకు పోటీ జరుగుతుంది. ఇప్పుడు హౌస్ లో వరుస టాస్కులతో ఫైనలిస్ట్ అయ్యేందుకు నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతున్నారు. మొన్నటి ఎపిసోడ్ లో తనూజ, భరణి, డీమాన్ టాస్కు ఆడగా.. తనూజ గెలిచి తన గడుల సంఖ్యను పెంచుకుంది. ఆ తర్వాత ఆమె మరో ప్లేయర్ ను ఛాలెంజ్ చేసి గేమ్ ఆడాలి. అలా సుమన్ శెట్టిని ఎంపిక చేసుకుంది. నిన్నటి ఎపిసోడ్ లో వీరిద్దరికి బ్యారెల్–బ్యాలెన్స్–బ్యాటిల్ అనే టాస్క్ పెట్టాడు. ఇందులో ఇద్దరు ప్లేయర్లు బ్యారెల్ కింద నిలబడి దానికున్న రోప్స్ పట్టుకుని గ్రిప్ వదలకుండా బ్యాలెన్స్ చేస్తూ ఉండాలి. బజర్ మోగినప్పుడల్లా సంచాలక్ పిలిచిన వ్యక్తి వచ్చి ఫస్ట్ ఫైనలిస్ట్ గా చూడకూడదనుకుంటున్న పోటీదారుని బ్యారెల్ లో ట్యాప్ తిప్పి నీళ్లు నింపాలి. చివరి వరకు ఎరు బ్యారెల్ ను బ్యాలెన్స్ చేయలేక ముందుగా గ్రిప్ వదిలి ఫ్లిప్ అయ్యేలా చేస్తారో వాళ్లే ఓడిపోయినట్లు.ఈ టాస్కుకు సంజన సంచాలక్ కాగా.. భరణి, డీమాన్ పవన్ మాత్రం సుమన్ శెట్టికి సపోర్ట్ చేస్తూ తనూజ బ్యారెల్ నింపేందుకు ట్రై చేశారు. కళ్యాణ్, రీతూ, ఇమ్మాన్యుయేల్ ముగ్గురూ తనూజకు సపోర్ట్ చేశారు. చాలా సేపటి తర్వాత తనూజ బ్యారెల్ వదిలేసింది. దీంతో ఆమె ఈ టాస్కులో ఓడిపోయింది. దీంతో ఏడుస్తూ కూర్చుండిపోయింది. బాగా ఆడావ్ ఏడవకు అంటూ ఇమ్ము, సంజన ఓదార్చారు. ఆ తర్వాత సుమన్ శెట్టి కింద కూర్చుండిపోవడంతో అందరూ అతడి దగ్గరకు పరిగెత్తారు. కాసేపటికి కిచెన్ దగ్గర మళ్లీ ఏడవడం స్టార్ట్ చేసింది తనూజ.దీంతో ఇమ్ము, సంజన, కళ్యాణ్ ఓదార్చారు. చివరగా డీమాన్ కూడా తనూజను ఓదార్చడానికి ట్రై చేశాడు. ఏడ్వావ్ బాధ అయిపోవాలి అంతే.. పద్దాక వద్దు అని డీమాన్ అనడంతో.. ఇదేమైనా కాలేజ్ గేమ్స్ లో ఓడిపోయామా పద్దాక ఏడవడానికి.. ఏం చేయమంటావ్ ఇల్లు వదిలేసి వచ్చిందే గెలవడం కోసం.. ఓడిపోతే నవ్వుతామా.. నేను ఓడిపోయానని చెప్పనా అంటూ డీమాన్ పై సీరియస్ అయ్యింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567